ఆదివారం

ప్రజాశక్తి

నవంబరు 2, 2003

ప్రపంచాన్ని మేల్కొల్పే

పేపర్ బాయ్స్

హ్యాపీ బర్త్‌డే

(2-11-2003నుండి
8-11-2003వరకు)

పి. సునీల్‌కుమార్(బన్ను)
3సం॥, 2. 11. 2000
లత- సుందరబాబు
కుముదపల్లి-ప॥గో॥

అఖిల
6సం॥,2, 11, 1997
అరుణ- వెంకటేష్
నారాయణపేట- మ॥నగర్

ధీర
2సం॥, 2001
తులసి- వీరయ్య
న్యూఢిల్లీ

అఖిల్ సుమంత్‌రాజ్
2సం॥, 2. 11. 2001
రాజు- మాధవి
కావలి- నెల్లూరు

అఖిల్
1సం॥, 2002
సురేఖ- రమేష్
దస్నాపూర్- ఆదిలాబాద్

రూపేష్
నవంబర్- 5
ప్రభావతి- వెంకటేశ్వర్లు
సిద్దారెడ్డిగారిపల్లె- కడప

సాయితరుణ్‌కుమార్
4సం॥, 5-11-2001
శ్రీఉష- హనుమంతరావు
బడంగ్‌పేట- రంగారెడ్డి

సాత్విక
2సం॥, 6.11. 2001
పద్మజ- రవీందర్‌రెడ్డి
చంపాపేట్-హైదరాబాద్

జె. పృధ్వీకుమార్
7॥సం, 7-11-1996
శర్వమ్మ- రాగూర్
ఆత్మకూర్

ఎ. విష్ణుప్రియ
2సం॥ 2001
రజని- శ్రీనివాస్
హనుమకొండ- వరంగల్

ఎ. లక్ష్మీసుప్రియ
4సం॥ 1999
రజని- శ్రీనివాస్
హనుమకొండ- వరంగల్

జి. ఐశ్వర్య
2సం॥ , 2001
సుగుణ- నారాయణ
మక్తల్

డి. హరీష్‌వర్మ
9సం॥, 1994
లక్ష్మి- సారంగపాణి
పాలకుర్తి- వరంగల్

జి. రవళి
8సం॥, 1995
శైలజ- నర్సింహారావు
ఏలూరు

బి. ఆశాజ్యోతి
10సం॥, 1993
అరుణ- వెంకటేశ్వరరావు
నరసాపురం- ప॥గో॥

శ్రీజ(రాగసుధ)
5సం॥, 1998
శ్రీలత- జగదీశ్వరరెడ్డి
సూర్యపేట- నల్లగొండ

అఖిల్
1సం॥, 2002
అనిత-శ్రీనివాసరావు
రావినూతల- ఖమ్మం



లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి,
ఆదివారం అనుబంధం

సినిమా 'డబ్బింగ్ సినీమా' బాగుంది



అక్టోబర్ 19వ తేదీ ఆదివారం అనుబంధంలో మనలోమాట 'డబ్బింగ్ సినీమా' గురించి రాసిన శీర్షిక బాగుంది. బాలవికాసం, బాలల కథ పేజీలు పిల్లలకు ఎంతో విజ్ఞానదాయకంగాను, వినోద ఆనందదాయకంగా ఉంటున్నాయి. జీవనశైలి పేజీ చక్కటి ఛలోక్తులతో హాస్యాస్పదంగా ప్రతి పాఠకుడిని చదివించేటట్టుగా ఉంది.

– కొప్పట కాశీవిశ్వేశ్వరరావు, మద్రిపాలెం, విశాఖపట్నం

మూఢాచారాలు రూపుమాపాలి

అక్టోబర్ 19వ తేదీ ఆదివారం అనుబంధంలో ప్రచురించిన రియల్‌స్టోరీ శీర్షికలో అనంతపురం జిల్లాలో కొనసాగుతున్న మూఢాచారాలు చదివి నిర్ఘాంతపోయాము. ఒక పక్క నాగరికత వెర్రితలలు వేస్తోంది. మరోపక్క అనాగరికత వెల్లివిరుస్తోంది. ప్రభుత్వం ఇటువంటి వాటిని పట్టించుకోదు. స్వచ్ఛంద సంస్థలు, సంఘసంస్కర్తలు ఇందుకు ముందుకు రావాలి. వారిని సంస్కరించాలి. మూఢాచారాలను రూపుమాపాలి. జనవిజ్ఞాన వేదిక ఇటువంటి కార్యక్రమాలు బాగా చేస్తుంది. ప్రభుత్వాన్ని కదిలించి మూఢాచారాలు రూపుమాపుటకు కూడా ఒక పథకం పెట్టించాలి. సక్రమంగా అమలు జరిపే స్వచ్ఛంద సంస్థలకు ఆ పథకాన్ని అప్పగించాలి. చివరి పేజీలో కొత్తగా పెట్టిన 'రుచి' ఒక మంచి శీర్షిక. దయ చేసిదాన్ని కొనసాగించండి. కొత్త కొత్త వంటల పరిచయాలు గృహిణులకు మంచి ఉపయోగకరంగా వుంటాయి. వారానికొక కొత్త 'రుచి' చూసే అవకాశం మాకు కలుగుతుంది.

– కొమ్మారెడ్డి లలిత, పెదవడ్లపూడి.

రియల్‌స్టోరీ బాగుంది

రియల్ స్టోరీ శీర్షికన ప్రచురించిన అనంతలో కొనసాగుతున్న మూఢాచారం ఆలోచింపజేసేదిగా వుంది. ఆధునిక కాలంలో కూడా ఇటువంటి దారుణమైన మూఢాచారాలతో స్త్రీలు ఘోరాతిఘోరమైన ఇబ్బందులను ఎదుర్కోవడం దారుణం.

– మేడూరి సత్యనారాయణ, తిరువూరు, కృష్ణాజిల్లా

మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలి

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మనం ఎంతటి పురోభివృద్ధిని సాధిస్తున్నప్పటికీ, ఇంకా పలు గ్రామాలలో మూఢనమ్మకాలకు అనేక మంది ప్రజలు బలవుతున్నారు. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తుంటారని నానుడి. కానీ ఇందుకు భిన్నంగా అనంతపురం జిల్లాలోని అనేక గ్రామాలలో స్త్రీలపై చూపుతున్న వివక్షను ఈవారం ఆదివారం అనుబంధంలో చదివి ఆశ్చర్యపోయాం. ప్రభుత్వం ఇప్పటికైనా శ్రద్ధ కనబరచి అనాదిగా పాతుకుపోయిన మూఢనమ్మకాలపై ప్రజలలో అవగాహనను కలిగించాలి.

– బట్టా రామకృష్ణ, సౌత్‌మోపూరు, నెల్లూరు జిల్లా.

గిట్టుబాటు కాని వేతనాలు

అక్టోబర్ 19 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన "ఖండాంతరాలకు విస్తరిస్తున్న పూలపరిమళం" అన్న వ్యాసం పూలను ఉత్పత్తి చేసి సరఫరా చేసే మహిళా శ్రామికుల వెతలను, వారి శ్రమకు తగ్గ ఫలితం ముట్టని వైనం చక్కగా వివరించింది. గేయలహరిలో రెండు కవితలు హైలైట్. కొండబాబుగారి 'చిన్నవాక్యం' విశ్లేషణాత్మకంగా వాక్య నిర్మాణాలు, వ్యక్తీకరణాలకు సంబంధించి మంచి సమాచారం అందించింది. సాహిత్యాభిమానులకు ఉపయుక్తంగా వుండే మరికొన్ని వ్యాసాలు ప్రచురిస్తే బాగుంటుంది.

– సువారపు రామచంద్రరావు, తిరువూరు, కృష్ణాజిల్లా

గుభాళించిన 'పూలపరిమళం'

ఆదివారం అనుబంధంలో కవర్ స్టోరీ 'పూలపరిమళం' చదువుతున్నంత సేపూ పూలతోటలో విహరిస్తున్నట్లుగా మా మనస్సులకు ఉంది. అంతబాగా వివరించి చక్కగా వర్ణించారు. బాలవికాసంలో పిల్లలను ఆడంబరాలకు దూరంగా వుంచాలనే విషయాన్ని. వాస్తవంగా ప్రతి తల్లిదండ్రులకు తెలిసే విధంగా వివరించారు. బాలల కథలో 'అత్యాశ' కూడా మా పిల్లలకి బాగా నచ్చింది. 'హుషారుగాలిపే బోటు షికారు' ఇంకా బాగా ఆహ్లాదకరంగా వుంది. రియల్‌స్టోరి అనంతలో కొనసాగుతున్న మూఢాచారం ఇంకా ఇట్లాంటి ఆచారాలు కొనసాగుతున్నాయా మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. బహిష్టు అయితే, కాన్పు అయితే ఊరి బయట ఉంచటం దారుణం ఇలాంటి మూఢాచారాలన్నీ పోతేనే ఈ దేశం బాగుపడుతుంది. ఈ మూఢాచారాలు పోవాలంటే ఇక పామరులే వాటిని పారద్రోలటానికి పూనుకోవాలి.

– వెనిగళ్ళ నాగరాజు, మంగళగిరి, గుంటూరు జిల్లా

మనలో మాట

సగటు మనిషి..

అతడొక సగటు మనిషి!

అతని గతం గుర్తు పెట్టుకో తగ్గది కాదు!

అతన్ని వర్తమానం దగా చేస్తోంది!

అందువల్ల-

అతని ఆశలన్నీ భవిష్యత్తు మీదే వున్నాయి!

అతని లాటి మనుషులు ఈ దేశంలో కొన్ని కోట్ల సంఖ్యలో ఉన్నారు. సరిగ్గా లెక్కగట్టి ఎన్ని కోట్లున్నారో చెప్పమంటే - తెల్లమొహం వేస్తాడు!

తన జీవితమ్మాదిరి ఆ దిక్కుమాలిన లెక్క - గజిబిజిగా వుంటుందని చెబుతాడు. ఎంత కరెక్టుగా లెక్కపెట్టినా కరెక్టు ఆన్సరు దొరకదంటాడు!

గతం గతః అనుకోడం బెటరనుకుంటాడు. గతానికి గోరీ కట్టాలంటాడు!

వర్తమానం వగలాడి అంటాడు! మురిపిస్తుందేగాని ముచ్చట తీర్చదంటాడు!

అందువల్ల-

తన బతుకు భవిష్యత్తుకి అంకితం చేస్తాడు!

ఆర్థిక స్తోమతు సూటుకాని కారణంగా - విందులూ వినోదాలకు దూరంగా వుంటారట. అర్ధాంకలితో సరిపెట్టుకుంటాడు. జనాభా లెక్కని పెంచేందుకు బాగా సహకరిస్తాడు!

అనగనగా రాజు గారు ఆస్తమానం విందులూ వినోదాల్తో బిజీగా వుండటం వల్ల - వారికి సంతాన భాగ్యం - లేకలేక లేకలేక ఎప్పుడోగాని కలగని కారణమని తెలుసుకుంటాడు!

తన కష్టాలు ఏ తేదీకి తీరిపోతాయో తెలుసుకుందామనుకుంటాడు. నమ్మకం లేకపోయినా చెయ్యి చూపించు కోడానికి వెడతాడు. తనకేమీ కలిసి రావడం లేదని చెయ్యి చూపించకుండా మనవి చేసుకుంటాడు.

సిద్ధాంతి చిద్విలాసంగా నవ్వుతాడు! కాలం కలిసి రాకపోతే అంతేనంటాడు. వందనోటు దానం చేస్తే దొంగనోట్లు గుద్దుతున్నావని బొక్కలో తోస్తారని చెబుతాడు. ముందు నీ చెయ్యి ఇవ్వమని అంటాడు!

ఎందుకు? షేక్‌హేండిస్తావా అని అడుగుతాడు సగటు మనిషి. అంతయోగం ఇక ముందైనా రాసి పెట్టి వుందో లేదో రేఖలు చూచి చెబుతానని సగటు మనిషి చెయ్యి లాక్కుంటాడు సిద్ధాంతి!

ఆ చేతిని శ్రద్ధగా పరిశీలిస్తాడు. ఆనక బరువుగా నిట్టూర్చి అంటాడు సిద్ధాంతి-

"ఇదిగో! ముదనష్టపు రేఖ ఇక్కడుంది! ఇక్కడుంటే అంతే! కప్పుమీద కాలు వేస్తే ఏడేళ్ళు జైలు శిక్ష పడుతుంది!"

ఆ మాటకి సగటు మనిషి నిలువునా నీళ్ళు కారిపోతాడు! బతికినంత కాలం నా గతి ఇంతేనా అని నీరసంగా అడుగుతాడు!

సిద్ధాంతి మళ్ళీ చిద్విలాసంగా నవ్వుతాడు! ఈ రేఖ ఇక్కడ వంగింది కదా! అంచేత - అని సిద్ధాంతి ఏదో చెప్పబోతుండగా సగటు మనిషి ఆత్రంగా అడుగుతాడు-

"రేఖ వంగిం దగ్గిర్నించీ సుఖ పడతానా?"

"లేదు! కష్టాలకు అలవాటు పడి కలకాలం కష్టాల్లోనే బతుకుతావు" అంటాడు. సిద్ధాంతి!

ఇదీ సగటు మనిషి యొక్క భూత భవిష్యత్ వర్తమానాల భాగోతం! చిత్తగించగలరు! ●

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం	. . . 4
ఓరా!	. . . 5
కవర్ స్టోరీ	. . . 6
జీవనశైలి	. . . 10
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
రియల్‌స్టోరీ	. . . 14
ఇంతిసంగతులు	. . . 16
కచేరి	. . . 17
పుస్తక పరిచయం	. . . 20
గేయలహరి	. . . 22
న్యాయసలహాలు	. . . 24

ఇంకా...

విదేశీ మోజు.. స్వదేశీ బూజు

కథ ... 9



ముందడుగు

రియల్‌స్టోరీ . . . 14, 15



కళ్ళను కాపాడుకుందాం

ఆరోగ్యం . . . 18, 19

పదునెక్కుతున్న ప్రజలపాట

కళాసాహితి . . . 23, 24

ఇంగ్లీషు

సులభంగా నేర్చుకోండి సరళంగా మాట్లాడండి!

ఇంగ్లీషు నేర్పించటంలో ఇండియాలోనే నెం.1 ఇంగ్లీష్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అని ప్రసిద్ధి చెందిన వివేకానంద ఇన్‌స్టిట్యూట్ గత 22 సంవత్సరాలుగా 15 లక్షలమందికి పైబడినవారిని వారి మాతృభాషలో సులభమైన శిక్షణ ద్వారా సరళంగా ఇంగ్లీషులో మాట్లాడించి విజయం సాధించింది.

దక్షిణ భారతదేశం అంతటా 81 ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు నెలకొల్పింది.

ప్రత్యక్ష శిక్షణ తరగతులు ఉదయం 7-00 గంటలనుండి రాత్రి 8-30 గంటలవరకు జరుగుతాయి. మీ దగ్గరలోవున్న మా ప్రత్యక్ష శిక్షణ కేంద్రంలో నేడే సంప్రదించి మీకు అనుకూలమైన తరగతిలో చేరితే చాలు. మీరు సులభంగా శిక్షణ పొంది సరళంగా ఇంగ్లీషు మాట్లాడవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో మా ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు:

హైదరాబాదులో:

ఎస్.ఆర్. నగర్
నెం.102, సాయి మేనర్, ఎస్.ఆర్. నగర్ సర్కిల్,
హైదరాబాదు-38. ☎ 23714330.

మెహదీపట్నం
202, సకీనా కాంప్లెక్స్, మెహదీపట్నం X రోడ్స్,
మెహదీపట్నం, హైదరాబాదు-28.
☎ 55755888.

దిల్‌షుక్ నగర్
16-11-477/3/D, ఫస్ట్ ఫ్లోర్,
లింగారెడ్డి కాంప్లెక్స్, దిల్‌షుక్ నగర్,
హైదరాబాదు-60. ☎ 24044352.

కుక్కట్‌పల్లి
MIG - 214, K.P.H.B. మెయిన్ రోడ్,
(ICICI బ్యాంక్ మేడపైన), కుక్కట్‌పల్లి,
హైదరాబాదు-72. ☎ 55341431.

వనస్థలిపురం
HIG 59, ఫస్ట్ ఫేస్, రాజధాని జూనియర్
కాలేజ్ బిల్డింగ్, వనస్థలిపురం,
హైదరాబాదు-70. ☎ 24122464.

రామచంద్రపురం
H.No.6-92/6, పైప్‌లైన్ రోడ్,
కాదిమి హాస్పిటల్ ప్రక్కన, HUDA కాలనీ,
చందానగర్, రామచంద్రపురం, హైదరాబాదు-50.

ఎ. ఎస్. రావు నగర్
ఫ్లాట్ నెం. 15, ఫ్లాట్ నెం 103,
ఎన్.ఆర్. టవర్స్, బృందావన్ కాలనీ,
ఎ. ఎస్. రావు నగర్, హైదరాబాదు-62.

కాకినాడ
7-2-25, C3, టెర్లి ఎపార్ట్‌మెంట్స్,
నాగేశ్వరరావు వీధి, రామారావు పేట,
కాకినాడ-4 ☎ 2386638.

విజయవాడ
D.No.40-5-19/8A, రెవెన్యూ కాలనీ,
సిద్ధార్థ అకాడమి ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్ కాలేజ్ ఎదురుగా,
మొగల్‌రాజపురం, విజయవాడ-10. ☎ 5530053.

తిరుపతి
నెం. 10/14/582, సెకెండ్ ఫ్లోర్,
వి.వి. మహల్ రోడ్, తిరుపతి-1. ☎ 2252878.

కడప
D.No. 6/134-D1, మెద్రాస్ రోడ్,
బ్లైండ్ బాయ్స్ స్కూల్ ఎదురుగా, శంకరాపురం,
కడప-2. ☎ 224445.

కర్నూలు
ఫస్ట్ ఫ్లోర్, దావూద్ కాంప్లెక్స్, చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా,
ఈశ్వరన్ నగర్, కర్నూలు-2.

నెల్లూరు
16/366, జి.యన్.రోడ్, IV టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా,
వి.ఆర్.సి. సెంటర్, నెల్లూరు-1. ☎ 2327702.

గుంటూరు
డోర్ నెం. 5-87-3/A, సెకండ్ ఫ్లోర్,
మణిపాల్ సెంటర్, లక్ష్మీపురం మెయిన్ రోడ్,
గుంటూరు-7. ☎ 2238541.

విశాఖపట్నం
50-50-30/11, బాలయ్య శాస్త్రి లేఅవుట్,
గురుద్వార జంక్షన్, సీతమ్మధార,
విశాఖపట్నం-13. ☎ 2738892.

నిజామాబాద్
5-11-229, మార్గదర్శి చిట్‌ఫండ్ ఎదురుగా,
ప్రగతి నగర్, నిజామాబాద్-3. ☎ 235767.

రాజమండ్రి
B1, మౌనిక టవర్స్, కోటిపల్లి బస్‌స్టాండ్ వద్ద,
ఇన్నీస్‌పేట, రాజమండ్రి-1. ☎ 2422003.

కరీంనగర్
H.No. 2-8-242, మారుతి కాంప్లెక్స్, కేప్టన్
రఘునందన్ రోడ్, కరీంనగర్-1. ☎ 2234883.

వరంగల్
H. No. 5-11-244, నైమ్ నగర్, హన్మకొండ,
వరంగల్-9. ☎ 2578946.

అనంతపూర్
H.No. 14-137, ఫస్ట్ ఫ్లోర్, బ్యాంక్ ఆఫ్ బరోడా లైన్,
కమలా నగర్, అనంతపూర్-1. ☎ 241029

మిరియాలగూడ
చర్చ్ రోడ్, రాఘవ థియేటర్ వెనుక,
మిరియాలగూడ-508207. ☎ 230130.

VIVEKANANDA INSTITUTE

Flat No.103, Sri Hayagreeva Complex,
10-3-171/3, St. John's Road,
Secunderabad - 500 025.

H.O.: **9, Madley Road, T.Nagar,**
Chennai - 600 017.

11/TEL/03/NAGA

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలలో చేరలేనివారు తపాలా ద్వారా కూడా శిక్షణ పొందవచ్చు. తపాలా ద్వారా శిక్షణ పొందగోరేవారు **Vivekananda Institute, 9 (T), Madley Road, T.Nagar, Chennai - 600017** అనే చిరునామాకు ఉత్తరం వ్రాయండి. వెంటనే మీకు పూర్తి వివరాలను పంపించగలము.

కార్టూన్ కదంబం


మహానటులంతా.. ఇక్కడే.. ఉండగా సినిమా తారలతో పనేముందిలే!!
శవపేటికలు
అయోధ్య
గుజరాత్
తారలతో ప్రచారం చేయించటం — బిజెపి


వ్యాధి బాగా ముదిరినట్లుంది. సారీ!! నో ట్రీట్‌మెంట్!!
అక్రమ భర్తీలు
డా॥ సుప్రీం
రాష్ట్ర ప్రభుత్వం
వైద్య, దంత కళాశాలలకు గడువు పొడిగించటం — బాబు


క్రీడాంధ్ర సాధిస్తా!!
అప్పులు-వైఫల్యాలు
ఆఫ్రో- ఆసియన్ గేమ్స్

నగరంలో ఆఫ్రో-ఆసియన్ గేమ్స్

ఈ మోటార్ సైకిలిస్ట్ ఎవరో తెలుసా?



మనరాష్ట్రంలో మున్సిపల్ ఛైర్మన్లు కూడా కారులోనే తిరుగుతారు(కొందరు మినహాయింపు). సెక్యూరిటీ లేకుండా ఎంఎల్ఏలు కూడా కదలరు. ఆఖరుకు అనేకమంది చోటా నాయకులు కూడా సెక్యూరిటీ పెట్టించుకుంటున్నారు. ఈ ఫోటోలో కనిపించేది పాండిచేరి ముఖ్యమంత్రి ఎన్. రంగసామి. రాష్ట్రం చిన్నదే, అదీ కేంద్రపాలిత ప్రాంతం. అయినా ఒక ముఖ్యమంత్రి ఎటువంటి హంగు, ఆర్భాటం లేకుండా, రక్షణగా ఒక గార్డు కూడా లేకుండా, కనీసం కారు కూడా వాడకుండా, సాధారణ పౌరులతో పాటు మోటార్‌సైకిల్‌పైన ఒక్కడే జబర్దస్తీగా తిరిగేస్తున్నాడు. బ్రహ్మచారి అయిన ఈ ముఖ్యమంత్రి ఒక చిన్న ఇంటిలో సాధారణ జీవితం గడుపుతున్నారు. తమ సమస్యలు చెప్పుకోవడానికి ముఖ్యమంత్రి ఇంటికి వెళ్ళే సామాన్య ప్రజానీకానికి ఎటువంటి అడ్డంకులు ఉండవు. అవినీతికి దూరంగా, సింపుల్‌గా ఉంటూ, జనరంజకంగా పాలిస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి పాండిచేరిలో మంచి పేరు తెచ్చుకుంటున్నారట! మన రాష్ట్రంలో ఇటువంటి దృశ్యాన్ని చూడగలమా? మన ముఖ్యమంత్రి ఇంటికి ఇంత స్వేచ్ఛగా వెళ్ళగలమా?

కదలని కండక్టర్!

మన ఆర్టీసి సిటీబస్సుల్లో కండక్టర్లు అటూ ఇటూ తిరుగుతూ ప్రయాణీకుల వద్ద డబ్బులు తీసుకుని టిక్కెట్టు ఇస్తారు. డ్యూటీకి వచ్చింది మొదలు ఒక్కక్షణం కూడా కూర్చోవడానికి వీలుపడదు. ఇంత కష్టపడినా ఎవరైనా ఆకతాయి టిక్కెట్టు తీసుకోకుండా చెకింగ్ టీమ్‌కి దొరికితే ముందుగా బలయ్యేది కండక్టర్రే. టిక్కెట్టు తీసుకోని ప్రయాణీకుడికి ఫైన్ వేస్తారు. కండక్టర్‌పై సస్పెన్షన్ వేటు వేస్తారు. అదే ఢిల్లీలో అయితే సిటీబస్సు కండక్టర్ సీటులో నుండి లేవడు. కదలడు. బస్సు ఎక్కేవారే టిక్కెట్టు తీసుకుని లోపలికి వెళ్ళాలి. ఒకవేళ ఎవరైనా టిక్కెట్టు తీసుకోకుండా చెకింగ్ టీమ్‌కి దొరికితే పనిష్మెంట్ ప్రయాణీకుడికే. కండక్టర్‌కు ఎటువంటి సంబంధం ఉండదట! ఢిల్లీలోని సిటీబస్సు కండక్టర్లకు ఉన్న ఇటువంటి సౌకర్యం దేశంలో ఏ నగరంలోనూ లేదట!

భారీ స్మారక స్థూపం!

తమిళనాడులోని శ్రీపెరంబదూరులో 12 ఎకరాల స్థలంలో 800 టన్నుల బరువైన రాళ్ళతో నిర్మించిన గోడపై చెక్కిన శిల్పాలతో కూడిన భారీ స్మారకస్థూపాన్ని ఈ నెల 10న రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జాతికి అంకితం ఇచ్చారు. ఇందులోని ప్రత్యేకత ఏమిటంటే ఇటువంటి స్మారకస్థూపం దేశంలో ఇంతవరకు ఏ నాయకుడికీ నిర్మించలేదు. ఇంతకీ ఇదెవరిదో తెలుసా? 1991 మే 21న తమిళపులుల పంజాకు బలైన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ స్మారకార్థం దీన్ని నిర్మించారు. మానవబాంబు ఆయనను పేల్చివేసిన స్థలం చుట్టూ గల 12 ఎకరాల స్థలాన్ని తమిళనాడు ప్రభుత్వం స్మారక నిర్మాణానికి కేటాయించగా రామచంద్రన్ అనే శిల్పి 100 మంది సహాయకులతో ఎనిమిదేళ్ళు శ్రమించి దాన్ని పూర్తి చేశారు. ఇందుకు గాను కేంద్రప్రభుత్వం 21 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఆలయాల వద్దా, బౌద్ధారామాల వద్ద దేవతల గురించి, జాతక కథల గురించి రాతిపై శిల్పాలు చెక్కిన విధంగా రాజీవ్‌గాంధీ కన్న కలలను, ఆయన ఊహించిన ఆధునిక భారతదేశంలోని విశేషాలను శిల్పాలుగా చెక్కారట. వెయ్యేళ్ళ క్రితం తమిళ ప్రాంతాన్ని ఏలిన పల్లవులు, చోళుల కళారీతుల్లో చెక్కిన ఈ శిల్పాలు ఎంతో రమణీయంగా, ఆకర్షణీయంగా ఉన్నాయంటున్నారు.

* వల్లభనేని సురేష్



జోరున వాన కురుస్తుంటుంది... లేదా ఎముకలు కొరికే చలి చంపేస్తుంటుంది... ప్రపంచమంతా గుర్రు పెట్టి నిద్రించే సమయం.. రాష్ట్రంలో దాదాపు లక్షమంది యువకుల దినచర్య అప్పుడే ప్రారంభమవుతుంది. ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ డ్యూటీ చేసే వారి దినచర్య అప్పుడే మొదలవుతుంది. ఇళ్ళ నుండి సైకిళ్ళపై రయ్యిమంటూ దూసుకుపోతారు. పేపర్ల కట్టలు సర్దుకుంటారు. మళ్ళీ సైకిళ్ళు ఎక్కుతారు.. ఎక్కే గుమ్మం, దిగే గుమ్మం, వీలైతే సైకిల్ మీదినుండే విసిరేయడాలు.. సూర్యుడు ఉదయించకముందే ప్రపంచాన్ని తెచ్చి మన గుమ్మం ముందు విసిరేసే వాళ్ళే పేపర్‌బాయ్స్. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టి జిల్లాకో ఎడిషన్‌తో యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నా ఆ పత్రికలను చందాదారులకు చేర్చేది ఈ పేపర్‌బాయ్స్ మాత్రమే. పేపర్‌బాయ్స్ లేకపోతే అనే ఆలోచన వచ్చినా పత్రికా ప్రపంచం అస్తవ్యస్తమవుతుంది. పిడుగులు పడుతున్నా, తుఫానులే వస్తున్నా వారి దినచర్య తెల్లవారకముందే ప్రారంభం కావాలి. లేకుంటే ప్రపంచానికి వార్తలు తెలియవు. ఈ పని చేయకుంటే వారికి తెల్లవారదు. జీవితం గడవదు. తమకు తెలియకుండానే సమాజానికి ఎంతో సేవ చేస్తున్న వీరికి ఎటువంటి గుర్తింపు, ఆదరణ లేదు...

ప్రపంచాన్ని మేల్కొల్పే పేపర్‌బాయ్స్

నాలుగుగోడల నడుమ పరిశోధనలు చేసే శాస్త్రవేత్తలు ప్రపంచం ముందు అద్భుతాలు ఆవిష్కరిస్తారు. వారంతా ఉన్నత విద్యావంతులు. అయితే ప్రపంచంలో జరిగే విశేషాలన్నీ తెల్లవారకముందే గుమ్మం ముందుకు తీసుకువచ్చేవారూ మనలో ఉన్నారు. శాస్త్రవేత్తల మాదిరిగా వీరు ఉన్నత విద్యావంతులు కారు. చిరుద్యోగులు, నిరుద్యోగులు, ఇంకా చదువుకుంటున్న యువకులే వారంతా. వారే వార్తాపత్రికలు ఇంటింటికి పంపిణీ చేసే పేపర్ బాయ్స్. రాష్ట్రంలో సుమారు లక్ష మంది వరకూ యువకులు ఈ విధంగా పేపర్లు వేస్తూ జీవనం గడుపుతున్నారు. వీరు ప్రతి రోజూ ఉదయం మూడు గంటలకే లేచి తాము డ్యూటీ చేయాల్సిన చోటుకు చేరుకుంటారు. అక్కడ ఉండే పేపర్ కట్టలను తీసుకొని, సర్దుకొని బయలు దేరుతారు. ప్రతి గుమ్మం ముందు ఆగి పేపర్లు విసురుతూ ముందుకు సాగుతారు. వీరు రాకపోతే ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుసుకోలేని పరిస్థితి. అంతవరకు అనవసరం. పేపర్ చదవకపోతే పక్క బజార్లో ఏమి జరుగుతుందో కూడా తెలియదు. ప్రతి నిత్యం ప్రపంచాన్ని మన ముందుకు తీసుకువస్తూ మనల్ని మేల్కొలిపే వారు మాత్రం అన్ని విధాలుగా వెనుకబడి ఉంటున్నారు.

రాష్ట్రంలో తెలుగు పేపర్లతో పాటు హిందీ, ఇంగ్లీషు పేపర్లు డజనుకు పైగా ఉంటాయి. ఇవి ముద్రితమైన ప్రాంతం నుండి వివిధ నగరాలకు, పట్టణాలకు, పల్లెలకు రైళ్ళు, బస్సులు, కార్లు, ఆటోల ద్వారా ఉదయం మూడు గంటల కల్లా చేరుకుంటాయి. అక్కడ బస్తీల్లో పంచేందుకు పేపర్‌బాయ్‌లు ఉంటారు. వీరు ఉదయం నాలుగు గంటలకల్లా సంబంధిత ప్రాంతాలకు చేరుకొని వారిని నియమించుకొన్న పేపర్ హాకర్ల దగ్గరకు వెళతారు. వివిధ పత్రికల ఏజెన్సీల నుండి హాకర్లు పేపర్లు కొనుక్కొంటారు. వీరు కొన్న పేపర్లను బాయ్‌ల ద్వారా బస్తీలకు పంపుతారు. ఈ బాయ్స్ పేపర్ వేసి, నెలవారీ బిల్లులు వసూలు చేస్తారు. రోజుకు ఐదారుగంటలు కష్టపడితే వీరికి నెలకు 200 నుండి 300

రూపాయల వరకు ఇస్తుంటారు. ప్రాంతాన్ని, దూరాన్ని, అతడు వేయవలసిన పేపర్ల సంఖ్యను బట్టి వారికి రేటు నిర్ణయిస్తారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల నుండే ఈ యువకులు వస్తుంటారు. వీరిలో ఎక్కువగా పధ్నాలుగు నుండి ఇరవై సంవత్సరాల లోపు వారు ఉంటారు. చదువుకొంటూనే కుటుంబానికి ఆర్థికంగా ఎంతో కొంత సహాయపడదామనే ఉద్దేశంతో ఉండేవారు కొందరైతే, తమ చదువుకు ఫీజులు చెల్లించడం కోసం వచ్చేవారు కొంత మంది. ఈ యువకులు ప్రతి నిత్యం ఉదయాన్నే మూడు గంటలకు నిద్ర లేచి తాము పనిచేసే హాకర్ వద్దకు చేరుకోవాలి. లేకపోతే వారిచ్చే మూడువందలకు తోడు తిట్లు కూడా తప్పవు. పరీక్షల సమయాల్లో రాత్రి పన్నెండు గంటల వరకు చదువుకొని వేకువజామునే లేచి వెళ్ళాల్సి ఉంటుంది. ఇటువంటి సందర్భాల్లో తమ ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని నర్సింగ్ అనే బాయ్ చెప్పాడు. ఇతడు ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలో ఉంటాడు. చిక్కడపల్లిలోని ఒక హాకర్ దగ్గర పేపర్ వేసే బాయ్‌గా చేస్తున్నాడు. నిత్యం మూడు గంటలకే నిద్రలేచి చిక్కడపల్లిలోని హాకర్ వద్దకు చేరుకుంటాడు. అక్కడనుండి పత్రికలు తీసుకుని రాంనగర్‌లో తనకు నిర్దేశించిన ప్రాంతంలో పేపర్లు వేయటానికి వెళతాడు. పని పూర్తయిన వెంటనే తిరిగి చిక్కడపల్లి చేరుకొని మిగిలిన పేపర్లను హాకర్‌కు ఇస్తాడు. ఎంతో క్రమశిక్షణతో ఉదయాన్నే నిద్రలేచివచ్చి పేపర్లు వేస్తే అతనికి నెలకు వచ్చేది మాత్రం మూడు



వందల రూపాయలే. ఇటువంటి వారు అక్కడ కోకొల్లలుగా ఉంటారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వచ్చే మూడు వందల జీతాన్ని ఫీజుకో లేదా ఇంట్లోని ఖర్చులకో ఇస్తుంటారు. ఇంట్లో పెద్దవాళ్ళు సంపాదించేదానికి కొంత తోడుచేస్తారు.

ఉదయం నాలుగు గంటల నుండి హైదరాబాద్‌లోని చిక్కడపల్లి మెయిన్ రోడ్డు మొత్తం సైకిళ్ళపై తిరిగే చిన్న చిన్న కుర్రాళ్ళతో పెద్ద మార్కెట్‌లా హడావుడిగా ఉంటుంది. అయితే అక్కడ ఆ సమయంలో ఎటువంటి వ్యాపారం జరగదు. చిక్కడపల్లి కేంద్రంగా ఆ చుట్టు పక్కల ప్రాంతాలకు ఇక్కడ నుండే పేపర్లు వెళతాయి. అందుకే ఇక్కడకు అన్ని భాషల దినపత్రికలు వస్తాయి. వాటిని హాకర్లు తమ వద్ద పనిచేసే బాయ్స్ ద్వారా పంపిణీ చేయిస్తారు. తొందరలో, హడావుడిలో పేపర్లు వేసే బాయ్‌లు ఒక్కోసారి ప్రమాదానికి కూడా గురౌతారు. అయినా వీరి గురించి పట్టించుకునే వారుండరు. ప్రతినిత్యం సమస్యలతో సతమతమవుతూ ఉండే వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలు లేవు. వీరిని నడిపించే హాకర్స్ మాత్రం ఒక సంక్షేమ సంఘాన్ని ఏర్పరచుకొన్నారు. ఈ సంఘానికి ఛైర్మన్‌గా గత ముప్పై సంవత్సరాలుగా పనిచేస్తున్న రాజయ్య ఉన్నాడు. రాజయ్య ఇక్కడ పనిచేసే హాకర్లలో సీనియర్.

గ్రామాల్లో పనిచేసే పేపర్ బాయ్స్ పరిస్థితి భిన్నంగా, ఎన్నో కష్టాలతో కూడి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలకు సంబంధిత పట్టణాల నుండి కార్లు, రైళ్ళు, బస్సుల ద్వారా పేపర్లు వస్తుంటాయి. వీటిని ముఖ్యంగా గ్రామాల్లోని కూడళ్ళు లేదా, బస్టాండుల్లో వేస్తుంటారు. వీటిని బాయ్‌లు నాలుగు గంటలకే తీసుకోవాలి. పట్టణాల్లో అయితే ఒక్క హాకర్ దగ్గరే ఇరవై ముప్పై మంది దాకా బాయ్‌లు ఉంటారు కనుక ఆక్కడ పేపర్లను సర్దుకోవడంలో అందరూ సహకరించుకొంటారు. కానీ గ్రామాల్లో పరిస్థితి దీనికి విరుద్ధం. ఇక్కడ పేపర్‌బాయ్స్ గుంపులుగా ఉండరు. వచ్చిన పేపర్లన్నింటినీ ఒక్కడే

చదువుకోసం పేపర్లు వేస్తున్నా : రాజు

చదువుకోవటానికి డబ్బులు కావాలి. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్నా, మానాన్న కార్పెంటరీ పనిచేస్తాడు. ఆయనకు వచ్చే డబ్బులతో మా కుటుంబం గడవటమే చాలా కష్టం. ఒక అక్క కూడా ఉంది. ఆమె కూడా చదువుకొంటోంది. పదవ తరగతి గనుక తప్పకుండా ట్యూషన్‌కు వెళ్ళాలి, ఇంట్లో డబ్బు కట్టలేని పరిస్థితి. అందుకే పేపర్లు వేస్తున్నాను. డెబ్బై ఐదు పేపర్లు వేసినందుకు గాను నెలకు రెండు వందల యాభై రూపాయలు ఇస్తారు. నా చదువు కోసమే నేను కష్టపడుతున్నాను గనుక ఈ పని నాకు ఆనందం గానే ఉంది. పేపర్ వేసే పని ఉదయమే పూర్తవుతుంది గనుక స్కూల్‌కు వెళ్ళటానికి ఎటువంటి ఇబ్బందీ ఉండదు.

డబ్బులు ఇంట్లో ఇస్తా : సంపత్

"మాది చాలా పేద కుటుంబం. మానాన్న లారీ క్లీనర్‌గా పనిచేస్తుంటాడు. ఇంట్లో డబ్బులు చాలవు కనుక ఏదో ఒక పనిచేయాలి. కాని నాకు చదువుకోవడమంటేనే ఇష్టం. అందుకని చదువుకుంటూనే పనిచేయాలనుకున్నాను. పేపర్‌లు వేయటానికి కుదిరాను" అని అశోక్ నగర్‌కు చెందిన సంపత్ అన్నాడు. ఎనిమిదవ తరగతి చదువుతున్న సంపత్ అక్కడ కనిపించే పేపర్ బాయ్‌లందరి కన్నా చిన్న వాడు. నాకువచ్చే డబ్బులు ఇంట్లోనే ఇస్తానంటూ ఈ ప్రతినిధితో మాట్లాడుతున్న సంపత్‌ను హాకర్ ఒక్కసారి గదమాయించటంతో చకచకా పేపర్లు సర్దుకొని హడావుడిగా తనకంటే ఎత్తయిన సైకిల్ ఎక్కి వెళ్ళిపోయాడు.

నలుగురు చెల్లెళ్ళ బాధ్యత చూడాలి

నాకు నలుగురు చెల్లెళ్ళు. వారి బాధ్యత నేనే చూడాలి. మానాన్న ఆటో తోలుతుంటాడు. ఇంటికి ఎప్పుడు వస్తాడో తెలియదు. డబ్బులు సరిగ్గా ఇంట్లో ఇవ్వడు. చెల్లెళ్ళు ఇద్దరు మూడో తరగతి, ఇద్దరు రెండో తరగతి చదువుతున్నారు. నేను ఈ పనేకాదు మెకానిక్‌గా కూడా పనిచేస్తున్నా, అక్కడ నెలకు 1800 ఇస్తారు. నలుగురు చెల్లెళ్ళ బాధ్యతల వల్ల చదవకుండా పనిచేస్తున్నాను.

సరిచేసుకోవాలి. అంటే ఇతడు ఉదయం మూడు గంటలకే నిద్ర లేవాల్సి ఉంటుంది. పేపర్‌కట్టలు వచ్చిన బస్టాపులకు చేరుకొని పేపర్లు సర్దుకొని బయలు దేరాలి. గ్రామాల్లో సహజంగా ఏజెన్సీ నడిపేవాళ్ళే పేపర్లు వేస్తుంటారు. గ్రామాల్లో అయితే వీధివీధికి కుక్కలు గుంపులు గుంపులుగా ఉంటాయి. వీటిని తప్పుకుంటూ పేపర్ వేయాలి. వీధుల్లో కరెంటు లేకపోతే కుక్కకాటుకు గురికావల్సిందే. నగరాలు, పట్టణాల్లో మాదిరిగా గ్రామాల్లో వీధిలైట్లు ఉండవు. ఇక్కడ సైకిల్ మీదనే కాకుండా నడిచి వెళ్ళి కూడా పేపర్లు వేస్తుంటారు. దీనికంతటికీ కారణం వారి ఆర్థిక పరిస్థితులే. సహజంగా గ్రామాల్లోనైతే ఉదయాన్నే పేపర్లు చదవటం అలవాటున్నవాళ్ళకు తప్పనిసరిగా ఐదు గంటల లోపే పేపరు వేయాల్సి ఉంటుంది. వీళ్ళకు ఉదయాన్నే పేపర్ కళ్ళ ముందు కనపడకపోతే వారి హడావుడి అంతా ఇంతాకాదు. పేపర్‌బాయ్ సంబంధిత స్టేజీల్లోకి వెళ్లి బస్ వద్ద పేపర్ కట్టలను తీసుకోవాల్సి ఉంటుంది, లేదంటే బస్సు వెళ్ళి పోతుంది. ఆ పేపర్లకట్టను పక్క స్టేజీలో వేస్తారు. మళ్ళా వాటిని తెచ్చుకోవటానికి సైకిల్ సవారీ తప్పదు. చలి, వాన, చీకటి, కుక్కలు ఇవన్నీ పేపర్‌బాయ్‌కి శత్రువులే. ఇన్ని పరిస్థితులను తట్టుకొని పేపర్ వేస్తే వారికి దక్కేది చాలా తక్కువ. రైలులో పేపర్లు వచ్చే గ్రామాలకు ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటుంది. రైలు వచ్చే సమయానికి తప్పకుండా స్టేషన్‌లో ఉండాలి. లేకపోతే గార్డు పేపర్ కట్టలను కింద వెయ్యడు. తీసుకువెళ్ళి పక్కన ఉండే పెద్ద జంక్షన్లలో దానికి ఎదురువచ్చే బండిలో వేస్తాడు. పేపర్ మిస్ అయ్యిందంటే మళ్లా బండి

వచ్చేదాకా స్టేషన్‌లో పడిగాపులు కాయవల్సిందే. ఎందుకంటే ఒకవేళ పేపర్ లేటయితే చందాదారులు బిల్లులు ఇవ్వరు. ఏజంట్లు మాత్రం బిల్లులు కట్టాల్సి ఉంటుంది. దీని కోసం తప్పని సరిగా బండికోసం వేచి చూడ వల్సిందే. పేపర్ ఒకరోజు మిస్సయినా, సకాలంలో చందాదారుడికి చేరకపోయినా నష్టపోయేది ఏజెన్సీ నడిపేవారే. పత్రికల్లో ప్రచారం కోసం కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టే ప్రభుత్వం నాయకుల ఫోటోలు, వార్తలు ముద్రించిన పేపర్లను ఇంటింటికీ పంచే బాయ్‌లకు మాత్రం ఎటువంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదు. ●

ధైర్యాన్ని జయించిన వనిత

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలో తుమ్మపూడి ఓ గ్రామం. ఆ గ్రామంలో అందరికంటే ముందే లేచి వేకువ జామునే పేపర్ వేయటానికి వెళ్ళేది ఇరవై సంవత్సరాల యువతి. ఆ ఊరిలో ఒక పేపర్ ఏజెన్సీ ఆమె తీసుకొంది. వచ్చే ఆదాయం తక్కువ అయినా పేపర్ నడపాలనే ఉద్దేశంతో పేపర్‌బాయ్‌ను నియమించుకొంది. ఆ ఊరికి పేపర్ రైలు ద్వారా ఉదయం నాలుగు గంటలకు వచ్చేది. ఒక్కోసారి బాయ్ నిద్ర లేవకపోతే ఈమె వెళ్ళి లేపి పంపుతుంది. ఒక్కోరోజు పేపర్ కట్టలు మిస్సయితే గార్డు వేరే స్టేషన్‌లో ఎదురువచ్చే బండిలో వేసేవాడు. అప్పటికి ఉదయం ఎనిమిది గంటలవుతుంది. కాలేజీ టైం అవుతుందని బాయ్ వెళ్ళిపోయేవాడు. ఇక అప్పుడు ఈ యువతే పేపర్ వేయాలి. బాయ్‌కి ఇచ్చే జీతం సరిపోక ఎక్కువ కాలం ఉండే వారు కాదు. విసిగి వేసారిన ఆ యువతి ఇంటింటికీ తానే పేపర్ వేయాలని నిర్ణయించుకుంది. ఉదయం నాలుగు గంటలకే లేచి పక్కఊర్లో ఉన్న రైల్వేస్టేషన్‌కు వెళ్ళి పేపర్ కట్టలు తీసుకొచ్చేది. నడుచుకుంటూనే రెండు ఊళ్ళలో పేపర్లు వేసేది. సహజంగా అమె ధైర్యవంతురాలు కావటంతో ఎవరూ ఆమె జోలికి వెళ్ళేవారు కాదు. తిక్క వేషాలు వేస్తే కొట్టడానికి కూడా వెనుకాడేది కాదు.



మా సంక్షేమాన్ని కూడా పట్టించుకోవాలి

సమాజంలో అన్ని వర్గాలకు ఏదో ఒక పథకం ఉంది. అది అమలవుతున్నా లేకున్నా కనీసం ఆయా వర్గాలకు గుర్తింపు ఉంది. కానీ ఉదయాన్నే లేచి ప్రపంచాన్ని వారి ముందుకు తీసుకువెళ్ళే తమను మాత్రం ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని పేపర్ హాకర్స్ అసోసియేషన్ ఛైర్మన్ రాజయ్య అన్నారు. పేపర్ వేసే ప్రతిఒక్కరూ తమ అసోసియేషన్‌లో సభ్యులుగా ఉంటారని ఆయన ఈ ప్రతినిధితో చెప్పాడు. ఇందులో పనిచేసేవారు ఎప్పుడైనా ప్రమాదానికి గురైతే తమ సంఘంలోని వారందరూ చందాల రూపంలో డబ్బులు వసూలు చేసి వారికి సహాయపడతామని తెలిపారు. అయితే ఇన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నా తమకు ఎటువంటి సంక్షేమ పథకాలు ప్రకటించకపోవటం శోచనీయమన్నాడు. తమ సంఘంలో పనిచేసే వారికి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సహాయం చెయ్యాలని కోరారు.

✻ మొలకలపల్లి కోటేశ్వరరావు

విదేశీ మోజు.. స్వదేశీ బూజు

"పోయిన నెలలో మావాడు హౌస్‌సర్జన్ చేయడం అయిపోయిందోయ్! ఇంక వారం పది రోజుల్లో వెస్టిండీస్‌కి వెళ్ళిపోతాడు. లాంఛనాలు అన్నీ పూర్తయ్యాయి. ఇక వీసా రావడమే ఆలస్యం. అదీ రేపోమాపో వస్తుంది. వచ్చిన వెంటనే ఇక విమానం ఎక్కడమే!" అన్నాడు రామారావు.

"వెస్టిండీస్‌కి ఎందుకూ?"

"ఎందుకేమిటి? ఉద్యోగానికి! మన దేశంలో ఏముందోయ్? బూడిద! అక్కడ నెలకి మన డబ్బులో అయితే రెండు లక్షలు వస్తాయట. ఒక లక్ష ఖర్చులకు పోయినా ఈజీగా ఒక లక్ష మిగుల్తాయి. మన దేశంలో ఎంతకాలం కష్టపడితే ఒక లక్ష మిగుల్తాయి, చెప్పు? మావాడు ఒక్కడే కాదు, వాడి స్నేహితులు ఐదారుగురు ఆల్రెడీ వెస్టిండీస్‌కి వెళ్ళిపోయారు. వాళ్ళు రమ్మంటేనే వీడు వెళ్తున్నాడు. అక్కడ ఒక ఏడాది వుండి, అట్నించి అటే అమెరికా వెళ్ళిపోతాడు. అప్పటికి మా రెండో వాడికి ఇంజినీరింగ్ అయిపోతుంది. వీడ్ని కూడా పెద్దవాడు అమెరికా తీసుకుపోతాడు"

"బాగుంది. అయితే పిల్లలందర్నీ విదేశాలకు పంపిస్తున్నావన్నమాట!"

"పెద్దవాళ్ళు ఇద్దరితో మాకు బాధలేదు కానీ మూడో వాడితోనే మాకు తంటా వచ్చి పడేలా వుంది. చదవరా చదివితే అన్నాయిల మాదిరిగా నువ్వు కూడా హాయిగా అమెరికా పోతావు అని మనం ఎంత కొట్టుకున్నా వాడు చదివితే కదా! పెద్ద వాళ్ళు ఇద్దరూ కష్టపడి చదివి ఒకరు మెడిసిన్‌లోనూ, ఒకరు ఇంజనీరింగ్‌లోనూ ఫ్రీసీట్లు సంపాదించుకున్నారు. వీడు ఇంటర్మీడియట్టే అతి కష్టం మీద ముక్కుతూ పాసయ్యాడు. వీడ్ని రేపు తమిళనాడులోనో, మన రాష్ట్రంలో వున్న కాలేజీల్లో మేనేజిమెంట్ కోటాలోనో ఇంజనీరింగ్‌లో చేర్పించాలి. వీడ్ని ఇంజనీరింగ్ చదివించమని మా పెద్దవాడు పదిసార్లు ఫోన్ చేసి చెప్పాడు. డబ్బు అవసరమైతే తాను వెస్టిండీస్‌కి వెళ్ళిన తరువాత పంపిస్తానన్నాడు. వీడ్ని కూడా అమెరికా తీసుకుపోవాలని వాడి తాపత్రయం! వీడు ఫ్రీసీటు సాధించుకుంటే డబ్బులు మిగిలేవి కదా! ఇప్పుడు లక్షలు కట్టాలి!"

"బాగుంది రామారావు... మీ పిల్లలు అందరూ అమెరికా వెళ్తే మీరు మాత్రం ఎందుకు ఇక్కడ?"

"మాకూ ఇక్కడ వుండాలని లేదు. బతికి బాగుంటే మేం కూడా అమెరికా వెళ్ళిపోతాం. మా పెద్దవాడు మమ్మల్ని కూడా తీసుకుపోవచ్చు. మా అన్న కొడుకు ఒకడు కెనడాలో వున్నాడు. మా చెల్లెలి కొడుకు ఒకడు ఆస్ట్రేలియాలో వున్నాడు!"

"మీరూ, మీ వాళ్ళూ అందరూ ఫారిన్‌లోనే అన్నమాట?"

"అవును, మన దేశంలో ఏముంది, దరిద్రం తప్ప! అసలు ఆ దేశాల్లో కరెంట్ అనేది పోదట. అక్కడ ఈగలు, దోమలు సైతం ఉండవు. మన ఇళ్ళలో ఫ్లోరింగ్ ఎలా వుంటుందో అక్కడ రోడ్లు అంతకంటే బాగుంటాయట! అసలు అద్దాల మాదిరిగానే వుంటాయట రోడ్లు! మన మాదిరిగా మురికీ, చెత్తాచెదారం రోడ్ల మీద వేయరు. నీటి కరువు వుండదు. మనకి గ్రామాల్లోనే కాదు, హైదరాబాద్‌లాంటి నగరాల్లో సైతం నీటి కొరతే! రోగమో రొప్పో వస్తే ఇక్కడ మనకి పల్లెల్లో చూసే దిక్కు వుండదు. పట్టణాలకి పరుగెత్తి పోవాల్సిందే. పట్టణాలకి వెళ్తే వెంటనే డాక్టర్ల దర్శనం దొరుకుతుందా? ఫర్లాంగు పొడవున క్యూ! ఉదయం వెళ్తే సాయంత్రం వరకూ పడిగాపులు పడితే అప్పుడు మనవంతు వస్తుంది. ఇక ఆ డాక్టర్ ఇలా చెయ్యి చూసి అలా సాగనంపుతాడు. తిరుపతి దేవుడి దర్శనం ఎంతో ఇక్కడ డాక్టర్ల దర్శనం అంత!"

"అవును. ఇక్కడ మనకి డాక్టర్లు తక్కువగా వున్నారు. కనీసం వెయ్యి మంది జనాభాకి కూడా ఒక డాక్టర్ లేదు. ఐదారు వేల మంది ప్రజలకి ఒక డాక్టర్ వున్నాడేమో! డాక్టర్లు తక్కువా, పేషెంట్లు ఎక్కువా అయినప్పుడు మనకి సులభంగా డాక్టర్లు అందుబాటులో ఎలా వుంటారు? ఇక్కడ చదువుకోవటం, లండనో,

(మిగతా 15వ పేజీలో)

✻ అంపశయ్య నవీన్

ఆడదిక్కు లేని దేశం



'ఏమిటోయ్ రామారావ్! మొఖం వేలాడేశావు?"

''వేలాడేయకేంజెయ్యమంటావు లక్ష్మణ్‌రావ్! ఎటుజూసినా కష్టాలే..."

"నీకిప్పుడొచ్చిన కష్టమేమిటో... నీకేమన్నా నాలాగ ఆడపిల్లలా? నీకందరూ మొగపిల్లలేగా.. ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేసే సమస్యయితే నీకు లేదుగదా..."

"అదే సమస్యయిందిప్పుడు.. నాకున్న ముగ్గురు మొగపిల్లలకూ పెళ్ళీడొచ్చింది.. ఇంతవరకొక్కడి పెండ్లికూడా కాలేదు... పెద్దవాడికి ముప్ఫయ్యేళ్ళొచ్చాయి... మూడు నాలుగేళ్ళనుంచి వాడికి పెళ్ళి చెయ్యాలని చూస్తున్నాము... కానీ కుదరటం లేదే... నాకూ, మా ఆవిడకూ ఇదో పెద్ద సమస్యయి కూర్చుంది."

"ఆడపిల్లకు పెండ్లి కుదరటం లేదని బాధపడే వాళ్లను చూశాంగానీ మొగపిల్లలకు పెళ్ళిళ్ళు కావడం లేదని బాధపడేవాళ్ళనెవర్నీ చూళ్ళేదు.."

"నన్ను చూస్తున్నారుగా... నేనే కాదు.. మొగపిల్లలకు పెళ్ళిళ్ళు కావడం లేదని బాధపడ్తున్న వాళ్ళు ఇప్పుడు చాలా మందే ఉన్నారు. వాళ్ళ సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది."

''ఒకచోట పెళ్ళీడుకొచ్చిన మొగపిల్లాడున్నాడని తెలియగానే ఆడపిల్లల తల్లిదండ్రులు అక్కడికి పరిగెత్తుకొని వెళ్తుండే వాళ్ళు కదా. అడిగినంత కట్నం సమర్పించుకొని తమ కూతురి పెండ్లి చేస్తుండే వాళ్ళు కదా..."

''అయ్యా! లక్ష్మణ్‌రావుగారూ! ఆ పరిస్థితిప్పుడు మారిపోతున్నది. అన్ని విధాలా అర్హురాలైన ఆడపిల్ల లెక్కడున్నారని మొగపిల్లల తల్లిదండ్రులే వెతుక్కోవలసిన పరిస్థితులేర్పడుతున్నాయి. ఇదివరకటిలా ఆడపిల్లల తల్లిదండ్రులు మొగపిల్లాడు కనిపించిందే బంగారమని వాళ్ళ పిల్లల్నివ్వడం లేదు. పిల్లవాడు అందగాడేనా... బాగా చదువుకున్నాడా? మంచి ఉద్యోగం ఉందా? పిల్లవాడి తల్లిదండ్రులు సంస్కారవంతులేనా? సమాజంలో వాళ్ళకున్న స్థానమేమిటి? ఇవన్నీ చూశాకే వాళ్ళ పిల్లనివ్వడానికంగీకరిస్తున్నారు. పూర్వంలాగ కట్నమంతా ఒకేసారి తెచ్చి మొగపిల్లాడి తండ్రి చేతిలో పోయడం లేదు. అమ్మాయి పేరుమీదనే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారు."

''నా దృష్టిలోనైతే ఇది చాలా ఆరోగ్యకరమైన పరిణామమే."

"ఎందుకంటారు?"

"ఆడపిల్లలంటేనే ముక్కులూ, మూతులూ విరిచే మన పురుషాధిక్య సమాజానికిది మంచి గుణపాఠమే.. ఇప్పట్నుంచైనా మనవాళ్ళు ఆడపిల్లల్ని గౌరవంగా చూడటం అలవరచుకుంటారు"

"ఈ పరిణామానికి కారణమేమిటంటారు?"

"ఇదివరకటలా ఆడపిల్లలు వంటింటికే పరిమితమైపోవడం లేదు. ఉన్నత చదువులు చదువుకుంటున్న ఆడపిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇంచుమించు మొగపిల్లలతో సమానంగా ఇవ్వాళ ఆడపిల్లలు చదువుకుంటున్నారు. ఉద్యోగాలు చేస్తున్నారు. చదువుకోవడం వల్ల వాళ్ళకెన్నో విషయాలు తెలుస్తున్నాయి. స్త్రీలు ఏ రంగంలో కూడా పురుషుల కంటే తక్కువకారన్న విషయం వాళ్ళు అర్థం చేసుకుంటున్నారు. స్త్రీ పురుషుడి ఆధిపత్యం కింద అణిగిమణిగి ఉండాల్సిన అవసరం లేదని వాళ్ళకు తెలిసిపోయింది. ఉద్యోగాలు చేస్తూ ఆర్థికంగా తమకాళ్ళమీద తాము నిల్చోగలుగుతున్నారు కాబట్టే స్త్రీలల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరిగాయి."

"అంతేనంటావా?"

''మరో విషయాన్ని కూడా మనం గమనించాలి. మన దేశ జనాభాలో స్త్రీ పురుషుల మధ్య ఉండే నిష్పత్తి తగ్గిపోతున్నది. అంటే పురుష జనాభా పెరుగుతున్నది. స్త్రీ జనాభా తగ్గిపోతున్నది. 2001వ సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో ప్రతి వెయ్యిమంది పురుషులకు 927 మంది స్త్రీలున్నారు. ఇది ప్రపంచంలోని ఇతర దేశాల స్త్రీ, పురుష జనాభా నిష్పత్తితో పోలిస్తే మన దేశంలో స్త్రీల జనాభా చాలా తక్కువ. ఈ విషయంలో ప్రపంచ సగటు నిష్పత్తి ఏమిటంటే ప్రతి వెయ్యిమంది పురుషులకు వెయ్యి నలభైఐదు మంది స్త్రీలుండటం.. అంటే పురుషుల కంటే స్త్రీలే ఎక్కువవుతున్నారు. మన దేశంలోని పంజాబ్, హర్యానా, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ లాంటి బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రాల పరిస్థితి ఈ విషయంలో ఇంకా అధ్వాన్నంగా మారిపోతున్నది. ఈ రాష్ట్రాల్లో ప్రతి వెయ్యి మంది పురుషులకు స్త్రీలు 900 మందే ఉన్నారట. కొన్ని జిల్లాల్లో అయితే ఈ సంఖ్య 850కి పడిపోయిందట. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఈ దేశంలో పురుషులే తప్ప స్త్రీలంటూ ఉందని పరిస్థితి ఏర్పడుతుందేమోనని జనాభా లెక్కల శాస్త్రజ్ఞులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆడదిక్కులేని దేశమైపోతోంది మనిది.."

"ఎందుకిలా జరుగుతున్నదంటారు?"

"ఆడపిల్ల పుట్టబోతున్నదంటే చాలు... పిండదశలోనే హతమార్చే దేశం మనది. గర్భంలోనే ఆడపిల్లల పిండాల్ని విచ్ఛిన్నం చేసే జాతి మనది. పైకేమో స్త్రీని దేవత అనీ, అమ్మ అనీ, స్త్రీని గౌరవించే దేశం మనదని గొప్పలు చెప్పుకుంటాం.. కానీ పిండదశలోనే ఆడపిల్లల్ని హతమార్చాలనుకుంటాం. సైన్స్ పుణ్యమా అని పుట్టబోయే శిశువు ఆడో, మొగో పిండదశలోనే తెలుసుకునే అవకాశం ఏర్పడింది. గర్భస్థ శిశువును విచ్ఛిన్నం చెయ్యడం చట్టరీత్యా నేరమని మన ప్రభుత్వం వారు చట్టం చేసినా అది అమలు జరగడం లేదు. ఆడపిల్ల అని తెలియగానే గర్భస్రావానికొడిగడ్తున్నారు. డబ్బుకాశపడి డాక్టర్లు నేరమని తెలిసినా గర్భస్రావాలు చేస్తున్నారు. ఇట్లా ప్రతి సంవత్సరం మన దేశంలో కొన్ని లక్షల స్త్రీ పిండాలు విచ్ఛిన్నమైపోతున్నాయి. ఇంతమంది స్త్రీ హంతకులున్న మన దేశంలో స్త్రీల జనాభా తగ్గిపోకుండా ఎలా ఉంటుంది? ఈ దుర్మార్గం ఆగాలంటే పెద్ద ఎత్తున ప్రజలు పూనుకోవాలి. ఇది స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయమని ప్రజలందరూ తెలుసుకోవాలి. స్త్రీలు లేని సమాజం ప్రేమకూ, కరుణకూ, త్యాగానికీ, సహనానికీ దూరమైపోతుందని అందరూ గ్రహించాలి." ●

కష్టజీవులు

※ అమ్మిన శ్రీనివాసరాజు



అది చలం మాష్టారుగారి ఇల్లు. ఇంకా ఎవరూ నిద్ర మంచాలు దిగలేదు. దుప్పట్ల ముసుగుల్లో ముడుచుకు పడుకున్నారు. వున్నట్టుండి ముందు వసారాలో ఏవో శబ్దాలు మొదలయ్యాయి. అయినా వాటిని వినేవారు లేరక్కడ!

''అబ్బబ్బా...అప్పడే తెల్లవారబోతోంది..! ఇక మొదలవుతుంది నా కష్టం.... ఎక్కడెక్కడో జరిగిన వార్తలన్నీ వినిపించాలి. కరెంటున్నా లేకున్నా, పనిలోవున్నా తీరుబడిగా వున్నా, చదువుకున్న వారికి చదువులేని వారికి.... అందరికీ అర్థమయ్యేటట్లు...వినిపించాలి. ఇలా మరెవరూ చెప్పలేరు. ఇంత చేస్తున్నా అస్సలు నన్నెవరూ పట్టించుకోవడంలేదు. నాకు గుర్తింపేలేదు. మొట్టమొదటి నుంచీ ఏ విషయాలనైనా మోసుకొచ్చేది నేనే. అయినా తప్ప వాళ్లదికాదు. టింగు రంగా అంటూ నిన్నగాక మొన్న వచ్చిన ఆ వగలాడిది తప్పంతా_" అంటూ తనలో తాను గొణుక్కుంటోంది గోడవారగా చతికిలపడిన రేడియోసెట్.

''ఆఁ..ఏంటక్కా...పొద్దున్నే సుప్రభాతం మొదలెట్టావ్. అయినా తెల్లవారలేదనుకుంటూగా? ఎవర్నో సాధిస్తున్నావ్?'' అంటూ స్టాండ్ మీద కులాసాగా కూర్చున్న టీవీ సెట్ అడిగింది అమాయకంగా.

''ఎవర్ని సాధిస్తే ఎవరూరుకుంటారు! నన్ను నేనే తిట్టుకుంటున్నా..." అంది రేడియో మూలకు తిరిగి.

"లేదక్కా నాతో ఎందుకు అబద్ధం చెబుతావ్. నా చెవులారా నీగొణుగుడంతా విన్నా.. అయినా వాళ్లంతా నన్ను మెచ్చుకుంటూ వెంటపడుతున్నారంటే అదంతా నాశ్రమ ఫలితమే. ప్రపంచదేశాల్లో జరుగుతున్న విషయాలను కళ్లకు కట్టినట్టు చూపిస్తున్నాను. 24 గంటలూ కంటిమీద కునుకులేకుండా వళ్లువంచి పని చేస్తూ వినోదం కలిగిస్తున్నా.... అందుకే నాకంత గుర్తింపు. నీకన్నా నేనే ఎక్కువ కష్టపడుతున్నా..." అంది టీవీ సాగదీస్తూ.

"నీ వరస చూస్తుంటే ముందొచ్చిన చెవులకన్నా వెనుకొచ్చిన కొమ్ములు గొప్ప అన్నట్టుంది. అసలు మొదట నన్ను తయారు చేయబట్టే నీవు పుట్టగలిగావు తెల్సా?! అంది రేడియో మూలనుంచి మూతిముడుస్తూ.

అంతలోనే...కిటికీ సందులోంచి రెక్కలు రెపరెపలాడిస్తూ రివ్వున వచ్చిన వార్తా పత్రిక "ఏంటి అక్కయ్యలూ పొద్దున్నే..." అంటూ అడగబోతుండగానే రేడియో, టీవీ పోటీపడి మరీ ఎవరి కష్టాల గురించి వాళ్లు చెప్పారు. పైగా ఇద్దరిలో ఎవరు గొప్ప అన్నట్లు దానివంక చూశాయి.

''ఓహో..! అదా మీ వాదం. మీ ఇద్దరిలో ఒకరు వార్తలు చెప్పేసి ఒకరు వార్తలు చూపించేసి చేతులు దులిపేసుకుంటున్నారు. నేను అలా కాదుకదా. ఆ వార్తలన్నీ అందంగా అతికించుకుని ఎప్పడు కావాలంటే అప్పడు చూపిస్తూ వాటన్నింటినీ సంవత్సరాల తరబడి మోస్తూ సేవలు చేస్తున్నాను. ఇంత చేస్తున్నా నన్ను ఒకళ్లు కొంటున్నారు. వందమంది నలిపేస్తున్నారు. మీ ఇద్దరికన్నా నా కష్టమే ఎక్కువ తెలుసా?! అంది కిందబడి రెపరెపలాడుతూ..

ఆ వాదనలన్నీ వింటున్న గోడమీది బెడ్‌లైట్‌లోని కరెంటు ఉండబట్టలేక ఒక్కసారిగా "ఆగండాగండి ఏంటీ మీ గొప్పలు? ఎవరికి వారే ఎగిరెగిరి పడుతున్నారు. అసలు నేనే లేకపోతే మీరు ఎక్కడుంటారు? నా శక్తితోనే కదా మీరు ఏది చేసినా ఏది చెప్పినా?!" అంది కళ్లెర్రజేస్తూ.... ఆ మాటలు విన్న ముగ్గురు కష్టజీవులు 'ఔను! నిజమేకదా' అనుకుంటూ తలలు తిప్పేసుకున్నాయి.

వెంటనే కరెంటు చిద్విలాసంగా నవ్వుతూ...!! "ఆగండాగండి. అలా చిన్నబుచ్చుకోకండి. నేను లేకపోతే మీరెక్కడుంటారు? అని నేనంటే నా అంత మూర్ఖులు మరెక్కడా వుండరు. ఇక్కడ అందరం శ్రమపడుతున్నాం. ఎవరి పరిధిలో వారు సేవలు చేస్తున్నాం. ఎవరూ ఎక్కువ కాదు. ఎవరూ తక్కువ కాదు. అందరం కష్టజీవులమే! ఒకరినిబట్టి మరొకరికి గుర్తింపు వస్తుంది. అంతేగాని గుర్తింపు కోసం మనం పాకులాడకూడదు. నిజమైన శ్రమకు తప్పక గుర్తింపు, ఫలితం వుంటుంది" అంది. ●



క్విజ్-81

1. 'కోహిమా' ఏ రాష్ట్ర రాజధాని?
   ఎ. నాగాలాండ్ బి. అస్సాం
2. తెల్లజెండా దేనికి చిహ్నము?
   ఎ.విజయము బి. సత్యము
3. అత్యంత పొడవైన ముక్కుగల జంతువు?
   ఎ.ఏనుగు బి. జిరాఫీ
4. 'నవంబరు 14' ప్రాధాన్యత ఏమిటి?
   ఎ. నెహ్రూ జన్మదినం బి. ఇందిరాగాంధీ జన్మదినం
5. మొదటి ఆఫ్రో ఆసియన్ గేమ్స్ ఎక్కడ జరిగాయి?
   ఎ. కొల్‌కతా బి. హైదరాబాదు
6. మన దేశంలో అతి చవకైన రవాణా మార్గము?
   ఎ.జల బి.వాయు
7. ఈజిప్టు వరప్రసాదిని అని పిలుచుకునేది?
   ఎ.నైలు బి.నర్మద
8. గొప్ప రసాయన శాస్త్రవేత్త ?
   ఎ.మేడమ్ క్యూరీ
   బి.డాంటే
9. డైనమైట్‌ను కనుగొన్నదెవరు?
   ఎ. ఆల్‌ఫ్రెడ్ నోబెల్
   బి. సివి.రామన్
10. ఈ ఫొటోలోని వ్యక్తి పేరేమిటి?
    ఎ. అంజలి భగవత్
    బి. సానియా మీర్జా

చిన్నారి చిత్రకారులు



బందిల అంబేద్కర్,
8వ తరగతి,
జడ్‌పిహెచ్‌స్కూల్,
చినకాకాని.

రేష్మా 7వ తరగతి,
సెయింట్ జూడెస్ హైస్కూల్,
వికారాబాద్.



ఎస్.సాయినాథ్, 7వతరగతి,
ప్రగతి బాల విద్యాలయం,
సుందరయ్యనగర్, గుంటూరు.

ఆస్మా 5వ తరగతి,
సెయింట్ జూడెస్ హైస్కూల్,
వికారాబాద్.

రంగులు అద్దుతారా!

జాడీలో చేప



హాయ్! ఈ వారం మీకు ఓ ఆసక్తికరమైన మేజిక్ చెప్దామనుకుంటున్నా. ముందు నాకో విషయం చెప్పండి. మీరు ప్రతివారం బాలనేస్తాలు పేజీ అంతా చదువుతున్నారా! ఏంటి అలా చూస్తున్నారు. కొందరేమో ఒక్క అక్షరంకూడా వదలకుండా చదువుతున్నామంటున్నారు. చాలా కొద్ది మంది మాత్రం... తల అడ్డంగా ఊపుతున్నారు. ఇదిగో నాకు మన పేజీ పూర్తిగా చదవని వారంటే... కాస్త కోపం. అందుకని ఇహనుంచైనా బాలనేస్తాలు పేజీ అంతా చదివేసెయ్యండే...

సరే ఇవాల్టి మేజిక్ చెప్పనా! అదిగో ఆ అట్టముక్కకు ఒక వైపు జాడీ బొమ్మ, మరోవైపు చేపబొమ్మ వుందికదా. ఇప్పుడు ఆ జాడీలోకి ఈ చేపపిల్లను పంపగలరా! ఏంటి పంపలేరా? 'ఒకే అట్టముక్కకు రెండు వైపులా గీసిన రెండు బొమ్మలను ఒక దాంట్లోకి మరోదాన్ని పంపడం ఎలాగండి?' అంటున్నారా? మరి అదే నేను చెయ్యగలనంటున్నాను. ముందు 'అబ్రకదబ్ర' మంత్రం చదవాలి. ఇప్పుడు చూడండి. జాడీలోకి చేప వచ్చిందికదా. మరీ అలా జాలిగా చూడకండర్రా... మీకూ చెప్పేస్తాగా.

ఒక అట్టముక్కను తీసుకోండి. దీని పొడవు, వెడల్పులు 4 సెంటీమీటర్లు వుండాలి. దానికి రెండు వైపులా రెండు రంధ్రాలు చేసి చిన్న దారాలను కట్టండి (బొమ్మలో కనిపిస్తోందే. అలాగన్నమాట). అట్టకు ఒక పక్క చేపలనుంచే ఓ పెద్ద పాత్రను గీయండి. వేరొకవైపున చిన్న చేపను గీయండి. దారం ముక్కలను మీ వేళ్ల మధ్య పట్టుకోండి. ఇప్పుడు 'అబ్రకదబ్ర... అబ్రకదబ్ర... అబ్రకదబ్ర' అని మూడు సార్లు అనండి. తర్వాత అట్టను మీ వేళ్లతో చాలా వేగంగా గిర్రున తిప్పండి. అది అలా తిరుగుతున్నప్పుడు పాత్రలో చేప వున్నట్టు ఒకే బొమ్మ కనిపిస్తుంది. అదే మన మేజిక్. బావుందా. వచ్చే వారం మరో మంచి మేజిక్ చెప్పుకుందామే.

క్విజ్ 80కి జవాబులు

1. రవీంద్రనాథ్‌ఠాగూర్ 2.. చికాగో 3. లిల్లీ 4. జిరాఫీ 5. 3 6. హీరాకుడ్ 7. టేబుల్‌లేండ్ 8. పౌర్ణమి 9. రెండవ చంద్రగుప్తుడు 10. యాంగ్ ట్యూయిూ

క్విజ్ 79కి సరైన సమాధానాలు రాసిన వారు :

జి.యమున, కదిరి. **యు.యేసేబు, వి.పుల్లారావు**, 10వ తరగతి, జిఎం స్కూల్, యర్రగొండపాలెం, ప్రకాశం. **పెంటకోట అమర్ జయసింహ**, గవరపాలెం, విశాఖ. **యు.ధర్మతేజ**, 9వ తరగతి, చొప్పదండి. **యాళ్ల అర్జునరావు**, 10వ తరగతి, శానపల్లిలంక, తూర్పు గోదావరి.

కలం స్నేహం

పేరు: ఎం.చంద్రశేఖర్,
వయసు : 9 సం॥
చదువు : 4వ తరగతి
హాబీలు : సైకిల్ తొక్కడం, క్రికెట్ ఆడడం, డ్రాయింగ్ వేయడం.
పూర్తి చిరునామా : ఎం.చంద్రశేఖర్, సన్నాఫ్ శాంతమూర్తి, ఇంటినెం: 735, రాజీవ్ నగర్ కాలనీ, విజయనగరం.

పేరు: బి.సునీత,
వయసు : 14 సం॥
చదువు : 9వ తరగతి
హాబీలు : మనస్సుకు నచ్చింది చేయడం, క్యారమ్స్ , చెస్ ఆడడం, ప్రజాశక్తి పేపరు చదవడం.
పూర్తి చిరునామా : బి.సునీత, డాటరాఫ్ వీరేశం చారి, కొర్లపాడు, నల్లగొండ.

హాయ్... మీక్కూడా కలం స్నేహం చేయాలని వుందా! మరి ఆలస్యం ఎందుకు. ఒక కార్డు తీసుకుని మీ పేరు, హాబీలు, చదువుతున్న తరగతి, పూర్తి అడ్రస్ రాయండి. ఇంకా... మీ ఫొటో కూడా అతికించి పోస్టు చేయండి...అంతే. మా చిరునామా : బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

న్యాయ గంట - ముసలి ఎద్దు



అక్బర్-బీర్బల్ కథలు

మొగలు చక్రవర్తుల పాలనలో ప్రజాక్షేమంకోసం ఓ న్యాయగంటను ఏర్పాటు చేశారు. ఆ న్యాయగంట దర్బారుకు సమీపంలో వుంది. ప్రజలు తమకు ఏదైనా కష్టం, నష్టం కలిగినప్పుడు ఆ గంటను మోగించేవారు. అప్పుడు పాదుషా వచ్చి వారి కష్టం తెలుసుకుని ఆదరించి పంపేవారు. ఇది అక్బరు చక్రవర్తి కాలంలోనూ వుంది. ఓసారి చక్రవర్తి కొలువుదీరివున్న సమయంలో న్యాయగంట మోగింది. వెంటనే ఆయన తన పరివారంతో న్యాయగంట ఏర్పాటు చేసిన రంగమహల్ దగ్గరకు వెళ్లారు. అప్పటికి ఒక ముసలి వృషభము (ఎద్దు) తన కొమ్ములతో గంటను మోగిస్తూ వుంది. ప్రభువులవారు ఈ దృశ్యం చూచి చలించిపోయారు.

దాని కష్టం ఏంటో విచారించి న్యాయం చేకూర్చమని బీర్బల్‌కు చెప్పి వెళ్లిపోయారు. బీర్బల్ కొంతసేపు ఆలోచించాడు. ఎద్దును విడిచిపెట్టి దాని వెంట ఒక భటుడిని పంపించాడు. ఎద్దు తిన్నగా తన యజమాని ఇంటికి చేరింది. కూడా వెళ్లిన భటుడు యజమానికి రాజాజ్ఞను తెలియచేసి చక్రవర్తి దగ్గరకు తీసుకొచ్చాడు.

బీర్బల్ ఆ యజమానిని చూచి 'ఈ ఎద్దు మీదేనా? ఎందుకు విడిచిపెట్టారు. కారణం ఏంటి?' అని ప్రశ్నించాడు.

'ప్రభూ! ఇది ముసలిదైంది. పనికి ఉపయోగపడడంలేదు. అందువలన విడిచి పెట్టాను' అని చెప్పాడు.

బీర్బల్ అతనిని చూచి 'ఓహో! ఇది వయస్సులో వున్నంతవరకు పని చేయించుకున్నావు. నీకు లాభం వచ్చింది. ఇప్పుడు ముసలిదైపోయింది కాబట్టి, దాని మూలంగా ఖర్చు అవుతోంది కాబట్టి... దానిని వదిలిపెట్టాలనుకున్నావు. అంతేనా. ఇది మంచి పద్ధతి కాదు' అన్నాడు. అప్పుడు యజమాని 'ప్రభూ! పనికి ఉపయోగపడనప్పుడు ఏం చేయాలి?' అని ప్రశ్నించాడు.

బీర్బల్ ఆలోచించి ఇలా అన్నాడు 'నీకు తల్లిదండ్రులున్నారుగదా. వారిప్పుడు ముసలివారు కావచ్చు. నీకు పనిపాటలలో ఉపయోగపడలేరు. అయినప్పటకీ వారిని నీవు పోషిస్తున్నావుకదా. ఈ ఎద్దు తన జీవితకాలాన్ని నీకు ధారపోసింది. ఇప్పుడు ముసలిదైనంత మాత్రాన విడిచిపెట్టకూడదు. ధర్మము తప్పకూడదు. నీ తల్లిదండ్రులను పోషించినట్లే దీనిని పోషించు. ఒకవేళ పోషించేశక్తి లేకపోతే మా గోశాలకు పంపు' అని చెప్పాడు. తీర్పు విని అక్బరు సంతోషించాడు.

మైనపు చేప

ఇది మైనంతో చేసిన చేపకాదు. మైనం ఉత్పత్తి చేసే చేపా కాదు. ఇది ఉత్తర పసిఫిక్ సుముద్రంలో జీవిస్తుంది. సుమారు 20 సెంటీమీటర్ల పొడవుంటుంది. వేసవి కాలంలో ఈ చేపలు ఉప్పునీటినుంచి మంచి నీటిలోకి వలస వెళ్తాయి. అక్కడ గుడ్లను పెడతాయి. అటువంటి సమయాల్లోనే వీటిని వలలు వేసి పడతారు. 'క్యాండిల్ ఫిష్' అని పిలువబడే ఈ చేప తినడానికి చాలా రుచిగా వుంటుంది. కొంతమంది ఎండిపోయిన ఈ చేపల్ని మైనపు దీపాల్లా వాడుకుంటారు. అందుకే దీనికి ఆపేరు వచ్చింది.



✻ పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ



ముందడుగు

ఆకాశం చీకటి దుప్పటి కప్పుకొంది.

కరెంటు పోవడంతో అంధకారం అలముకొంది.

జంప వీరభద్రరావు ఒంటరిగా కూర్చున్నాడు.

ఆలోచనలు సుళ్లు... తిరుగుతున్నాయి. ఆవేదన కమ్ముకున్న మనసు శూన్యంగా తయారైంది. ఒంటరి జీవితం... దుర్భర దారిద్ర్యం గుర్తుకు వచ్చి హృదయంలో ఏదో బాధ మెలితిరిగింది.

పుట్టుకతో పోలియో మహమ్మారి రెండు కాళ్లను కబళించి వేసింది. నడవలేని బతుకు రోజూ కష్టాల్ని, కన్నీళ్ళను మిగుల్చుతోంది. అటువంటి పరిస్థితిలో తల్లీ... తండ్రీ.. ఇద్దరూ చనిపోయారు.

నా అనే వారు లేని ఒంటరివాడు అయ్యాడు.

తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో తనకంటూ ఎవరూ కనిపించలేదు. అప్పటివరకూ తల్లిదండ్రులున్న అద్దెపాకను వదిలిపెట్టాడు. చిన్నా చితకా సామాన్లు ఇరుగుపొరుగు వారికి చిన్న మొత్తానికి అమ్మేశాడు.

చేతిలో ఆరు వందలు మాత్రం ఉన్నాయి.

ఏం చేయాలో తోచలేదు. కనిపించిన రైలు ఎక్కి విశాఖజిల్లా గోపాలపట్నంలో దిగేశాడు. చేతిలో చిన్న సంచి మెడకు తగిలించుకున్ని దేక్కుంటూ కొత్తపాలెం చేరుకున్నాడు.

రచ్చబండ దగ్గరికి వచ్చేసరికి కరెంటు పోయింది.

ఎటూ పాలుపోని స్థితిలో వీరభద్రరావు పక్క అరుగు మీద నడుం వాల్చాడు.

ఇళ్ళల్లో కొవ్వొత్తుల వెలుగు కనిపిస్తోంది.

అలసటకు నిద్రలోకి జారిపోయాడు.

ఎప్పుడు కరెంటు వచ్చిందో తెలియదు.

ఎవరో లేపుతుంటే తెలివి వచ్చింది. లేచి కూర్చున్నాడు.

"ఎవరు? .... ఎందుకు ఇక్కడ పడుకున్నావు?" తెల్లని పంచె కట్టుకున్న పెద్దమనిషి పలకరించాడు.

వీరభద్రరావు నోట మాట రాలేదు.

"అయ్యా! మాది కాకినాడ... అమ్మా, నాన్నా చనిపోయారయ్యా! రైలెక్కి వచ్చేశాను... నాకు ఎవరూ లేరయ్యా!... తమరే దయచూడాలి.." ఒకోమాట కూడబలుక్కున్నట్లు చెప్పాడు.

వీరభద్రరావు గొంతులో జాలి.... కాళ్ళు లేని అవిటితనం ఆ వ్యక్తిని కదిలించాయి. "సర్లే... ఉదయాన్నే ఇంటికి రా! ఈ ఊర్లోనే ఉండటానికి ఏదైనా స్థలం చూపిస్తాను..." అంటూ వెళ్ళిపోయాడు ఆ వ్యక్తి.

అతను ఆ గ్రామానికి సర్పంచ్.

వీరభద్రరావు చేతులెత్తి నమస్కరించాడు.

* * *

ఆత్మ విశ్వాసం... ఆత్మస్థైర్యం ఏ పనినైనా చేయిస్తుంది. అంగవైకల్యం కలిగిన వారు ఏ పనీ చేయకుండా యాచనకు అలవాటు పడుతున్న పరిస్థితి వీరభద్రరావుకు నచ్చలేదు. ఆత్మాభిమానం అడ్డు వచ్చింది.

సర్పంచ్ ఇచ్చిన స్థలంలో చిన్నపాక వేసుకుని తాత్కాలికంగా నివశించడానికి ఏర్పాట్లు చేసుకున్నాడు.

మిగిలిన మూడు వందలతో సైకిలు మరమ్మత్తులకు అవసరమైన రెంచీలు, స్క్రూడ్రైవర్లు వంటి చిన్న చిన్న సామాన్లు తెప్పించుకున్నాడు. నడవలేని వీరభద్రరావు ఉత్సాహాన్ని చూసి కొత్తపాలెం యువకులు చేయూతను అందించారు. దీంతో పాక ముందు సైకిలు మరమ్మతులు మొదలయ్యాయి.

ఆత్మవిశ్వాసంతో అంగవైకల్యాన్ని జయించిన వీరభద్రరావు ఎప్పుడో కొద్దిగా నేర్చుకున్న సైకిలు రిపేరు అక్కరకు వచ్చింది. గ్రామంలో ఏ సైకిలు పాడైనా, ట్యూబుకు కన్నం పడినా వీరభద్రరావు వద్దకు రావాల్సిందే. రానురాను పని పెరగడంతో రోజుకు రు.10, రు.25 సంపాదిస్తూ స్థానికులందరికీ సుపరిచితుడయ్యాడు.

* * *

ఆ రోజు ఉదయం...

కొత్తపాలెం గ్రామానికి కొత్త కళ వచ్చింది.

వీరభద్రరావు పెళ్ళి.

గ్రామస్తులంతా చిన్నవేదికను ఏర్పాటు చేశారు. పెళ్ళిపందిరి నిర్మించారు. మంగళవాయిద్యాలను రప్పించారు. గ్రామ సర్పంచ్ దగ్గరుండి ఈ కార్యక్రమాలన్నీ పర్యవేక్షించారు.

వీరభద్రరావు స్వయం కృషి, మంచితనం చూసి అదే గ్రామానికి చెందిన ఈశ్వరమ్మతో పెళ్ళి కుదిర్చారు.

ఈశ్వరయ్య కూడా తల్లీతండ్రీ లేని అనాథ. దూరపు బంధువైన వృద్ధురాలి వద్ద ఉంటోంది. కొత్తపాలెంలో ధనిక కుటుంబాలకు నీళ్ళు మోస్తూ వారి పనుల్లో సాయపడుతూ ఉపాధి పొందుతోంది. వీరభద్రరావుకు ఈడూజోడుగా

ఉంటుందని అందరూ భావించారు.

పోలియో కారణంగా ఈశ్వరమ్మకు ఒక కాలు వంకర పోయింది. అయినప్పటికీ నిరాశ పడకుండా జీవనాన్ని సాగిస్తోంది. నడవలేని వీరభద్రరావుకు జీవితాంతం తోడుండటానికి ముందుకు వచ్చింది.

వారి పెళ్ళి వైభవంగా జరిగింది.

గ్రామస్తులంతా పెళ్ళి వేడుకల్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సర్పంచ్ రెండు బస్తాల బియ్యం వండించి గ్రామస్తులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు.

* * *

వీరభద్రరావు, ఈశ్వరమ్మల దాంపత్య నౌక సాఫీగా సాగిపోతోంది. నీకు నేను నాకు నువ్వు అంటూ ఇద్దరూ కష్టపడుతూ కష్టంతో ఆనందాన్ని పంచుకుంటున్నారు. అనుబంధాన్ని పెంచుకుంటున్నారు.

వీరభద్రరావు విషయం సర్పంచ్ ద్వారా ఆ ప్రాంత శాసనసభ్యుడు జి.వి.పి.ఆర్.నాయుడుకు తెలిసింది. ఆయన ఆశ్చర్యపోయారు. అధికారులతో కొత్తపాలెం విచ్చేశారు.

నడవలేని వీరభద్రరావును, అతను నడుపుతున్న సైకిలు రిపేరు షాపును, అతనికి తోడూనీడగా వున్న ఒక కాలులేని ఈశ్వరమ్మను చూసి అభినందించారు.

ఒక ట్రై సైకిల్‌ను బహూకరించారు.

"నిరాశపడకుండా నిలదొక్కుకున్నందుకు అభినందనలు... అన్ని అవయవాలు వున్న వారు కూడా సోమరితనాన్ని ఆశ్రయిస్తుంటే కాళ్ళు లేని నువ్వు చక్కని జీవితాన్ని నడిపిస్తున్నావు... నీ కృషి ఎందరికో ఆదర్శం!" ప్రశంసిస్తూ చెప్పారు.

ట్రై సైకిల్‌ను ఆసరా చేసుకుని వీరభద్రరావు నమస్కరించాడు. అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. మాట పెగల్లేదు... ఈశ్వరమ్మ దగ్గరికి వచ్చి నిలుచుంది.

"నీ పట్టుదల సర్పంచ్ గారు చెప్పారు. వికలాంగుల పెన్షను, ఇళ్ళ స్థలం... రుణ సదుపాయం కోసం కూడా ప్రయత్నిస్తా.. ముందుకు దూసుకు పో..." అన్నారు.

"అయ్యగారూ! ఇంతవరకూ నా కృషి నా కోసం చేశాను... తర్వాత నా కుటుంబం కోసం చేశాను.. దానిని ఆత్మవిశ్వాసం అంటారో మరేమంటారో తెలీదు... కష్టపడి సంపాదిస్తే సంతృప్తి కలుగుతుందని అనుకున్నాను... ఆ విధంగా చేశాను... అంతే!" కాసేపు ఆగాడు.

తర్వాత నెమ్మదిగా – "మీరు ట్రై సైకిల్ ఇచ్చారు. మీ ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంగా దూసుకుపోతాను–" అన్నాడు.

ట్రైసైకిలు ఎక్కి వీరభద్రరావు కొత్తపాలెం వీధుల్లో చక్కర్లు కొట్టాడు. అతని ఉత్సాహం చూసి ఎమ్మెల్యేతో సహా అక్కడికి వచ్చిన వారు ఆనందంతో చప్పట్లు కొట్టారు. ●

విదేశీ మోజు.. స్వదేశీ బూజు

(9వ పేజీ తరువాయి)

అమెరికానో, ఆస్ట్రేలియానో పోవటం! మీ కొడుకు చేత మన వూళ్ళో ప్రాక్టీస్ పెట్టించవచ్చుగా! మన ప్రజలకి అందుబాటులో వుంటాడు. మనం పట్టణాలకి వైద్యం కోసం పరుగెత్తి పోయే పని తప్పిపోతుంది!"

"చాలు చాల్లే! బాగా చెప్పావు. ఈ దిక్కుమాలిన వూళ్ళో వుంచితే కమ్మగానే వుంటుంది. వాడు అంత కష్టపడి చదువుకుందీ, మేం చదివించిందీ ఇందుకేనా?" అంటూ కోపంగా వెళ్ళిపోయాడు రామారావు.

రామారావే కాదు, ఇవ్వాళ ఉన్నత విద్యావంతుల అందరి చూపూ విదేశాల మీదనే! డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, ఇతర ప్రొఫెషనల్స్ అందరూ చదువులు కావడమే ఆలస్యం విదేశాలకి పయనమైపోతున్నారు. హైస్కూల్లో చదివే పిల్లలకి కూడా ఇవ్వాళ గోల్ అమెరికానే! పల్లెల్లో సైతం అమెరికా వేలంవెర్రి పెరిగింది.

పాలకులు కూడా ఇందుకు పరోక్ష ప్రోత్సాహం ఇస్తున్నారు. యథారాజా తథాప్రజ! దేశభక్తి, జనం భక్తి జాన్తానై! వాళ్ళ భుక్తే పరమావధి!

దేశభక్తి లేకపోతే పోనీ, ఇక్కడ చదువుకుని అక్కడికి వెళ్ళడం, అక్కడి ప్రజలకి సేవ చేయడం నిజానికి చాలా పెద్ద నేరం. అమెరికా అడుగులకు మడుగులు వత్తే మన పాలకులు దీనిని నేరంగా పరిగణించడం లేదు.

ఒక డాక్టరూ, ఇంజనీరూ కావాలంటే ప్రభుత్వం ఇన్ని లక్షల రూపాయలు వాళ్ళ మీద వెచ్చిస్తున్నది. ఒక వ్యక్తి డాక్టర్ కోర్స్ పూర్తి చేయడానికి ప్రభుత్వం కనీసం 5 నుంచి 8 లక్షల రూపాయలు వ్యయం చేస్తున్నది. ఇదంతా ఎవరి సొమ్ము ? ఎవరి స్వేదం? వాళ్ళ మీద వ్యయం చేస్తున్న సొమ్ము అంతా ప్రతి రూపాయీ పేద ప్రజల కష్టార్జితం! అంతే తప్ప ఏ పాలకుడో, ఏ పెట్టుబడిదారుడో వాళ్ళ తాత ముల్లె తీసుకొచ్చి పెట్టడం లేదు. ఇక్కడి పేద ప్రజల శ్రమ ద్వారా మాత్రమే అతను డాక్టర్ కోర్సు పూర్తి చేయగలుగుతున్నాడు.

అతని మేధాసంపద ఇక్కడి ప్రజల కష్టార్జితం. కానీ ఆ సంపద మాత్రం విదేశాలకి వెళ్ళిపోతున్నది. మన మేధా సంపదని వాళ్ళు వినియోగించుకుంటున్నారు. ఇది ఎలా వుందంటే మనం కష్టపడి చక్కగా వంట వండిపెడితే వాళ్ళు సుష్టుగా భోం చేస్తున్నట్లు వుంది. మనం నోరు తెరుచుకుని చూస్తూ పస్తు వుంటున్నాం.

అభివృద్ధి చెందిన దేశాలు ఇక్కడి సహజ వనరుల్నీ, సంపదనీ ఎలా కొల్లగొట్టి తమ దేశం తరలించుకుపోతున్నాయో అలాగే మానవ మేధని కూడా డబ్బు ఆశ చూపెట్టి కొల్లగొడుతున్నాయి. మన సహజ వనరులు పరుల పాలు కాకుండా మనమే వినియోగించు కోవాలని ఎలా భావిస్తామో అలాగే మన మేధస్సును కూడా మనం వినియోగించుకునేలా వత్తిడి తీసుకు రావాలి. ఉన్నత విద్యలు పూర్తి చేసుకున్న వాళ్ళు కనీసం కొంత కాలమైనా ఇక్కడ వుండేలా చట్టాలు చేయాలి.

శాస్త్ర, సాంకేతిక, సామాజిక, ఆర్థికరంగాల్లో మన దేశం పురోగమించాలంటే మేధోవలసను అరికట్టాలి.

ఇరవై ఏళ్ళలో ప్రపంచంలోనే మన దేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతామని కేంద్రపాలకులూ, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రను చేస్తామని రాష్ట్ర పాలకులూ వూదరకొడుతున్నారు. మేధోవలసను అరికట్టకుండా వీళ్ళు ఏ రంగంలో అయినా ఎలా అభివృద్ధి చేయగలరు? ఇక్కడ చదువుకున్న మేధావులు ఇక్కడే వుండి ఇక్కడి సమాజానికీ, ప్రజలకీ వుపయోగపడితేనే ఈ దేశానికి పురోగతీ, అభివృద్ధీ, ఈ ప్రజలకి మేలు! ●

కిటికీ సీను

రాతియుగం మనిషి గురించి మనకి తెలీదు!
కొంచెమో గొప్పో చరిత్ర చదివి తెలుసుకుంటున్నాం!
ఆనాటి మనిషి తిండి విడ్డూరం!
అతని వంటి మీద బట్ట విడ్డూరం!
అతడు నివసించే కొంప విడ్డూరం!

ఆ విడ్డూరాలను చదివి విడ్డూరపడుతున్నాం. ఆనాటి మనిషి పరిస్థితికి అయ్యోపాపమనుకుంటున్నాం. యుగం మారినా - ఇప్పుడు కూడా ఆనాటి దీనహీన పరిస్థితుల్లో బతుకుతున్న జనాభాని చూచి కంట తడి పెట్టుకుంటున్నాం! వాళ్ళని కాసేపు మరిచిపోండి!

మన అదృష్టం బావుండి మనం వాళ్ళకంటే ఎన్నో రెట్లు మెరుగ్గా బతుకుతున్నాం. మంచి తిండి తింటున్నాం. మంచి బట్టలు తొడుక్కుంటున్నాం. మంచి మంచి ఇళ్ళు కట్టుకుంటున్నాం. మన తర్వాత తరాల వాళ్ళు - అన్ని విధాలా మనకంటె మెరుగైన రీతిలో బతికే ఛాన్సుందని నడస్తున్న చరిత్ర జోస్యం చెబుతోంది!

కిటికీ గురించి చెప్పాలని వుంది. దానికి ఇంత ఉపోద్ఘాతం ఎందుకు చెప్పేనో మాత్రం నన్ను అడక్కండి. వదిలేయండి. ఇల్లన్న తర్వాత ఆ ఇంటికి గుమ్మాలూ, తలుపులూ తప్పనిసరిగా వుండాలి. వాటితో పాటు కిటికీలు కూడా వుండాలి. ఇన్ని వుంటేనేగాని అది 'ఇల్లు' అని పిలవబడదు. అలాగని - ఈ అలంకారాలు ఏవీ లేకపోతే అదొక 'గుహ' అని చెప్పడానిక్కూడా వీలవదు! గుహలో పులులుంటాయి. సింహాలుంటాయి. మహామునులుంటారు. కొండొకచో బందిపోటు దొంగలుంటారు. ఈ బాపతు వాతావరణం ఏమీ లేదు గనక అది ఇల్లే అని చెప్పేందుకు వీలవదు!

ఇల్లు అనగానే - అందులో చిన్నదో పెద్దదో ఒక సంసారమంటూ వుంటుంది కదా! సంసారమన్న తర్వాత కొంత సరంజామా అఘోరిస్తుంది కదా! వాటి రక్షణ కోసం తలుపులూ గొళ్ళేలూ పెట్టుకుంటారు. అంచేత ఇంటికి తలుపులూ గొళ్ళేలూ వగైరా అంశాలు అవయవాలుగా భావించాలి. మనిషికి చెవీ ముక్కు కళ్ళూ, కాళ్ళూ ఎల్లా వుండి ఏ విధంగా ఆ మనిషికి సహకరిస్తాయో - ఇంటిక్కూడా తలుపులూ ద్వారబంధాలూ అదే విధంగా తోడ్పడతాయి. ఇంట్లోంచి కాలు కదపకుండా బయట ప్రపంచాన్ని ఏ కొంచెమైనా చూడాలనుకుంటే - కిటికీలు బాగా ఉపకరిస్తాయి!

కిటికీలు - చక్కటి గాలీ వెల్తుర్నీ ఇంటోకి సరఫరా చేస్తాయి. ఇంటో ఎవరూ లేనప్పుడూ... గదిలో వున్న మనుషులు వీధిలో వున్న జనాభాకి కనపడకూడని సందర్భాల్లో కిటికీలు మూతపడతాయి! అంతే తప్ప - ఇంటికి కిటికీలుండకూడదని ఎవరూ అనరుగాక అనరు. ఒక్క మాటలో చెప్పాలంటే - ఇంటికి కన్నులాటిది కిటికీ! జ్ఞాన నేత్రమన్నమాట! జ్ఞాన నేత్రం అప్పుడప్పుడు మూసుకుపోతుంది! వదిలేయండి! ఇప్పటిమాటేమో గాని కొంతకాలం క్రితం సినీమాల్లో కిటికీ సీన్లకి - అనగా జ్ఞాన నేత్రాలకి - గిరాకీ బాగా వుండేది! కథలో అద్భుతమైన మలుపులకు ఈ కిటికీలు గొప్పగా పని చేసేవి. శతదినోత్సవాలకు ఈ కిటికీ సీనులే అండగా నిలిచేది!

ఒకానొక గదిలో-

అన్నగా భావించే వ్యక్తితో హీరోయిన్ మీటింగు పెట్టుకుంటుంది. హీరో కిటికీ దగ్గిరికి రాకమునుపు -అన్నలాటి ఆ వ్యక్తిని అన్నా అని పిలుస్తూ మాటాడే హీరోయిన్-కిటికీ దగ్గిరికి హీరో వచ్చిన వేళకి - అన్నలాటి వ్యక్తితో 'నాగుండెల్లో నీకు పెద్దస్థానముంది మోహన్ అంటుంది. ఆ స్థానాన్ని దేవుడు కూడా తొలిగాంచ లేడని చెబుతుంది. కిటికీ ద్వారా హీరోగారు 'అన్నా చెల్లెళ్ళని, చూస్తాడు. ఒకరి చేతిలో ఒకరి చెయ్యి వుండటం గమనిస్తాడు. హీరోయిన్ చెప్పిన నా గుండెల్లో వగైరా డైలాగులు వింటాడు. ఆ డైలాగులు తన చెవిని పడగానే హీరోగారి పిడికిళ్ళు బిగుసుకుపోతాయి. కళ్ళెర్ర పడతాయి. ఛీ కులటా అనుకుంటాడు. నిన్ను పచ్చడి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తాడు. అతడు రెచ్చిపోతున్న కొద్దీ ప్రేక్షకులు హీరోయిన్ పట్ల తెగ జాలిపడిపోతుంటారు. అయ్యోపావం అమాయకురాలు కష్టాల్లో పడి పోతుందని తల్లడిల్లి పోతారు! ఇంటో కిటికీలుంటే యింతేనని కూడా విసుక్కుంటారు!

ఇల్లాంటి కిటికీలను -
అపార్థాల కిటికీలని పిలిచేవారు!
ఈ అపార్థాల కిటికీల వల్ల -
ఆ సినీమాలు శతదినోత్సవాలు చేసుకునేవి!

ఆమె గుణవంతురాలు. కానీ కిటికీ ద్వారా వినిపించిన మాటల వల్ల హీరో ఆమెను అపార్థం చేసుకుంటాడు. ఛీ అని తిట్టుకుంటాడు. ఈ మొత్తం బీభత్సానికి బాధ్యులెవరని ప్రశ్నిస్తే 'కిటికీ' అని జవాబు వచ్చేది! అంతేగాని అపార్థానికి నిర్వచనమైన 'మగాడు' అని ఎప్పుడూ అనుకునే వారుకాదు! హీరోకి మంచి బాలుడు అనే బిరుదూ వుండాలి. కథా నడవాలి అనే సూత్రమ్మీద నిర్మాతలు నిలబడే వారు! అందుకే కిటికీ సీనులు కష్టపడి రాయించేవారు. తప్పంతా కిటికీమీద నెట్టేసేవారు. ఆ మాటకొస్తే పురాణ పురుషుల విషయం కూడా అంతే! భార్యని అష్టకష్టాలు పెట్టిన హీరో ఎవరైనా వుంటే - అదంతా శాపఫలితమని లింకు పెట్టి తృప్తి పడేవారు. అంతేతప్ప - అతగాడికి వెన్నెముక లేదని గానీ, బుద్ధిజ్ఞానం శూన్యమనిగానీ విమర్శించలేరు! శ్రీరామచంద్రుడు సీతమ్మను అడవికి పంపించినా - హరిశ్చంద్రుడు తన భార్యని అమ్ముకున్నా - ధర్మరాజు ద్రౌపదిని జూదంలో ఓడిపోయినా సెభాషనుకున్నారేగాని - ఇదేమి న్యాయమని ప్రశ్నించలేదు! పురాణాల్లో మగాడికి శాపాల వంకదొరికినట్టే - ఇప్పుడు కిటికీలు అండగా వుంటున్నాయి. అలనాటి శాపాలు ఈనాటి కిటికీల పుణ్యమాని - అప్పుడూ ఇప్పుడూ బహుశా ఎప్పుడూ కూడా హీరోగా వెలిగేది అతడు! అష్టకష్టాలు పడేది ఆమె!

త్రిశూలాల విన్యాసం

"రావయ్యా... రారా... కూర్చో... ఏంటో నిత్యం ఆ రామ నామ జపం... పారాయణం చేయకపోతే మనసంతా ఏదో దిగులు... ఆహా... అసలు ఆ సర్వోత్కృష్ట... లీలా మానుష మహిమలు... సర్వులకూ ఆమోదం... మన దేశ ప్రజలందరికీ ఆదర్శ పురుషుడు... జైశ్రీరాం"!

అద్వానం గారిలో చాలా మార్పు గోచరించింది. ఆయనగారి బోడి బట్టతల మిలమిలా మెరుస్తుంది. మొహం... అపుడే విచ్చుకున్న కమలంలా ప్రకాశిస్తుంది మరి! మనిషి బక్కచిక్కినా వుల్లాసంగా... చాలా శుభ్రంగా కనిపిస్తున్నాడు. నాకు ఆయనగారి పట్ల అపారమైన భక్తి భావన వుడిపడడంతో నేను చాలా వినయంగా ఎదురుగా కుర్చీలో కూలబడ్డాను. ఆయనగారికెదురుగా అయిదారు భాషల్లో రామాయణ పవిత్ర గ్రంథాలు - ఒక పాతకాలపు తాళపత్ర రామాయణ గ్రంథాన్ని ముందేసుకుని చదువుతున్నట్లుంది. ఆయనగారి వెనక పవిత్రమై శ్రీరాములవారి మనోహర రూపం.. పెద్ద పటం గోడకు వేలాడుతుంది!

"ఏంటి విశేషాలు సార్!" నేను వినయంగా అడిగాను.

"నా జీవితానికి ఈ రామనామ జపం... రాములవారి సేవా... పూజా తప్ప ఇంకేం విశేషాలుంటాయి. అందరమూ ఆ రామచంద్రమూర్తిని కొలవాల్సిన వాళ్ళమే! జైశ్రీరాం".

ఆయనగారు కండ్లు మూసుకున్నాడు. ఈ మధ్యకాలంలో నేను ఏనాడూ ఆయనగారిలో ఈ అఖండ భక్తి భావాన్ని చూడనైతిని! వుండుండి ఆయనగారు ఈ 'భావన'లోనికి జొరబడడానికి కారణం ఏమిటో... ఎంత తల బద్దలు కొట్టుకున్నా అర్థమైచావ లేదు. నా ఈ జంఝాటన అర్థమైనట్లుంది. ఆయనగారే తన ప్రశాంత గంభీర స్వరంతో మృదువుగా అన్నాడు. 'ఈ రామనామ జపానికి ఏ నియమ నిబంధనలూ లేవబ్బాయ్! ఇది ఐచ్ఛికం... స్వచ్ఛందం... ఎలాంటి నిర్బంధాలూ... అవరోధాలుండకూడదు.. ఎవరి చిత్తానుసారం వాళ్ళు చేసుకోవచ్చు"

నాలో ఏదో ఒక మూల చిన్నశంక ఓటి పొటమరిస్తూనే వుంది. "నేనయితే నా నిర్మల మనసుతో... శాంతిగా... ప్రశాంతంగా పూజలు చేసుకుంటూ ఆ రాముణ్ణి సేవిస్తాను..'' ఆయన గారి మాటముగించేలోగానే మేడ క్రింది భాగంలో ఏదో మానవ కలకలం లాంటిది వినిపించగానే... ఆయనగారు బిరబిరమని లేచి క్రిందికి దిగి వెళ్ళాడు. నేను బిక్కుబిక్కు మంటూ కూర్చున్నాను. ఓ అయిదు నిముషాల్లోనే అద్వానంగారు పోగా మిగిలిపోయిన కేశ శకలాలను నిమురుకుంటూ పైకి వచ్చాడు. ఆయనగారి కండ్లు ఎర్రగా చింతనిప్పుల్లా వుండడం నన్ను కాస్తంత గాబరా పరిచింది.

"ఆ అయోధ్య రాముడికి ఈ క్షుద్ర చట్టాలతో పనేమిటో అర్థం కాదు. ఆయన గారు మానవమాత్రుడు కాదు గదా! ఈ సమస్తలోక కళ్యాణానికి కంకణం కట్టుకున్న ఆ దేవుడ్ని కూడా ఈ రాజకీయాల రొంపిలోకి లాగుతున్నారు. ఎంత ఛండాలం!" ఆయనగారు కాస్తంత కంపించడం గమనించాను. మనిషి మాటతీరులో కూడా మార్పు కనిపించింది. బలవంతాన తనలోని ఉద్వేగాన్ని నిగ్రహించుకుంటున్నాడు.

"రామభక్తులు విరివిగా పూజలు చేయాలి. ఆ ఏర్పాట్లు చేయాలి... వారికి ఎలాంటి కష్టాలు... ఆటంకాలెదురు కావడానికి వీల్లేదు!"

"మీరిపుడు మీ బంగళాలో రోజూ ఎన్ని గంటలు పూజలు కానిచ్చేస్తున్నారు - అయినా ఇక్కడ మిమ్మల్ని అడ్డగించే వాళ్ళెవరండీ?" నేను విభ్రాంతికి గురవుతూ అన్నాను. ఆయనగారు ఒక్కసారిగా ఆగ్రహోదగ్రులయ్యారు. నన్ను మీదపడి కరుస్తారేమోనని హడలిపోయాను.

"కుహనా లౌకికవాది... పటాటోప మాటల బండారం... (అని తనలో తాను పండ్లు గిట్టకరిచి కసురుకున్నాడు) అది కాదయ్యా... మనమంతా హిందువులం... రాముడు మన దేవుడు గదా... మరి మన రాముడికి మనం ఇంత 'నీడ' కల్పించి ఓ చిన్న గుడి కట్టుకోవడానికీ... రోజూ పూజలు చేసుకోవడానికీ... ఎవరికి మాత్రం ఎందుకు అభ్యంతరం వుండాలి...!"

"అవున్సార్.. అసలు అలాంటి దానికి ఎవరికీ అభ్యంతరం వుండాల్సిన అవసరం వుండనే వుండదు గదా... అసలింతకీ అలాంటి అభ్యంతరం ఎవరికుంది?" నేను చాలా మూర్ఖంగా ప్రశ్నించాను. ఆయనగారు నా తెలివిలేమి తనానికి తనివి తీరా కసాపిసా నవ్వాడు.

"ఈ కోర్టులు... అదే న్యాయస్థానాలు... అసలు మనకీ న్యాయస్థానాలెక్కువా? ఆ శ్రీరామచంద్రుడెక్కువా? సూటిగా చెప్పు!" ఆయనగారు అట్లా అడిగి విసవిసా లేచి మెట్లు దిగి కిందికి పోయాడు. క౩ఇందకాస్తంత మనుషుల కోలాహలం... కలకలం వినిపించింది. కొద్దిక్షణాలకే హుందాగా... గంభీరంగా అడుగులు వేసుకుంటూ వారు ప్రవేశించారు. వారి వదనం బాగా ఎర్రబారి వుంది!

"ఈ దేశంలో ప్రజాస్వామ్యం లేదు... న్యాయస్థానాలు 'న్యాయం' పాటించండీ అంటే ఎవడూ వినడు. గౌరవించడు...!"

"ఈ న్యాయస్థానాలకూ.. రాముల వారి పూజకూ సంబంధం ఏంటో.." నేను మరి మారు మాట్లాడకుండా ఆయనగారు గుడ్లురుముతూ నానోరుమూయించాడు.

"చూడబ్బాయ్.. తరతరాలుగా నీకున్న భూమిని ఎవడో కబ్జా చేస్తే నువ్వేం చేస్తావ్?"

"కోర్టుకు పోతా!" నేను టకీల్మని జవాబు చెప్పాను. ఆయనగారు తన ఎదుటి బల్ల మీద బలంగా నాలుగు చరుపులు చరిచాడు.

"నీచమానవులకు కోర్టు... మరి మన



శ్రీరాముల వారి విషయంలో.. ఈ కోర్టులు ఆయనగారి ముందెంత"?

''మరేం చేయాలంటారు?'' నేను బిక్కచచ్చిపోతూ అడిగేశాను.

"రామభక్తులను ఎవరూ ఆపలేరు.. తమకు కావలసిందానిని సాధించుకోవడం ఎట్లాగో వారికి తెలుసు.. జైశ్రీరాం! కాని చూడుబాబూ... శాంతి... ప్రపంచం... మన దేశం శాంతిగా వుండాలి... శాంతికి మనం మార్గదర్శకులం... త్వరలో వచ్చే ఎన్నికల కోసమైనా ఇది అవసరం గదా..." నేను నివ్వెరపోయాను - ఈశాంతీ...రాముడూ... ఎన్నికలూ.. వీటికి ఏంటి లింకో నాకంతు పట్టలేదు. అదే అడిగితే ఆయనగారు మండిపడడం ఖాయం గదా!

"అంటే చావగొట్టి చెవులు మూసైనా 'శాంతి'ని స్థాపిస్తారన్నమాట!" నేను తెల్లబోతూ అడిగాను. ఆయనగారు ముసిముసిగా నవ్వాడు.

''రామభక్తుల నిర్ణయం! దాన్ని అడ్డుకోవడానికి మనమెవరం? అయినా వారేం చెప్పినా.. ఏం చేసినా అదంతా శాంతి కోసమే అని గమనింపవలె..!" అని ఆయనగారు వడివడిగా వెనకగదిలోకి పోయాడు.

నేను బయట బాల్కనీలోకి వచ్చి చూద్దునుగదా... కాషాయ గంతలు తగిలించుకుని జనం గొంతులు వేస్తూ పెడబొబ్బలు పెడుతూ వికృత విన్యాసాలు చేస్తున్నారు. సందట్లో సడేమియాలాగా 'శాంతి ప్రవక్త' అద్వానంగారు గుట్టుచప్పుడు గాకుండా సందెటనిండా భారీ త్రిశూలాలు... బాగా బరువైనవి తెచ్చి వారందరికీ పంచుతున్నాడు. అట్లా పంచుతున్నపుడు కూడా వారి పెదాలు మాత్రం 'శాంతి' మంత్రాన్ని జపిస్తున్నాయి - విచిత్రం! ●

కళ్ళను కాపాడుకుందాం

డా॥ బి.సుబ్బారావు,
ఎం.డి., ఎ.ఐ.ఐ.ఎమ్.ఎస్.,
ఐసర్జన్, సూర్యారావుపేట,
విజయవాడ

ప్రపంచంలో కళ్ళకు సంబంధించి అత్యధికంగా ప్రజలు గురయ్యే జబ్బు ఇదే. ఇందులో ఒకసారి అనేక వందల, వేల మందికి ఈ జబ్బు వస్తుంది. ఒకే రాష్ట్రంలోనే కాదు అనేక రాష్ట్రాలలో కూడా ఇది వస్తుంది. ఇది ఒక రకమైన వైరస్ క్రిముల వలన వస్తుంది. అందులోను 'అడినోవైరస్' అనే సూక్ష్మాతి సూక్ష్మమైన క్రిముల వలన వస్తుంది. ఇది వున్నట్లుండి అకస్మాత్తుగా వస్తుంది. ముందుగా ఒక కన్నుకు వస్తుంది. తరువాత కొన్ని గంటల నుండి ఒకటి లేక రెండు రోజులలో రెండవ కన్నుకు కూడా వస్తుంది. కళ్ళు బాగా ఎర్రబడిపోతాయి. నీళ్ళు కారుతూ వుంటాయి. వెలుతురు చూడలేరు. కళ్ళు పుసులు కడుతూ వుంటాయి. కళ్ళలో ఇసుక రేణువులు గుచ్చుకొన్నట్లు వుంటుంది. కంటి రెప్పలు కూడా ఒకోసారి ఉబ్బిపోయి వుంటాయి. దురదలాగా కూడా కొంత వుంటుంది. నొప్పి కూడా కొంత వుంటుంది.

ఇది కొందరిలో ఎక్కువ మోతాదులోనూ, కొంతమందిలో తక్కువ మోతాదులో ఈ లక్షణాలు వుంటాయి. వారి వారి శరీర తత్వాన్ని బట్టి, రోగ నిరోధక వ్యవస్థను బట్టి వుంటుంది. సాధారణంగా యుక్త వయస్సు వారి నుండి 40 లేక 50 సంవత్సరాల వయసు వారిలో ఎక్కువగా వస్తూ వుంటుంది. సాధారణంగా ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో ఎక్కువగా వస్తూ వుంటుంది. వర్షాలు ఎక్కువగా కురవడం, ఎండ తక్కువగా వుండటం మొదలగు వాతావరణ పరిస్థితులు ఈ వైరస్ అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతున్నాయి. ఎక్కువగా కాలేజీలలోను, ఆఫీసులలోను, బస్‌లలోను, రైలు ప్రయాణాలలోను, సినిమా థియేటర్‌లలోను, జనసమ్మర్థం ఎక్కువగా వున్న చోట్ల తొందరగా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుంది. ఇంట్లో ఒకరికి వున్నా కూడా మిగతా వారికి కొంత తొందరగా వచ్చే అవకాశమున్నది. ఎ.సి. రూములలో ఒకరికి వుంటే ఆ రూమ్‌లో గాలి అదే రూములో తిరుగుతూ అలాగే వుంటుంది. కనుక మిగతా వారికి తొందరగా వచ్చే అవకాశమున్నది. అలాగే రైళ్ళలో వాష్ బేసిన్ దగ్గర, బాత్‌రూమ్‌ల దగ్గర ఈ వ్యాధి వ్యాప్తి చెందడం చాలా ఎక్కువగా వుంటుంది. స్కూల్స్‌లో దగ్గర దగ్గరగా కూర్చోవటం వలన వ్యాప్తి ఎక్కువగా జరుగుతుంది.

ఈ వ్యాధి దాదాపు మూడు రోజుల నుండి వారం, 10 రోజుల వరకు వుంటుంది. చికిత్స విషయానికి వస్తే రోజుకు 5 లేక 6 సార్లు పరిశుభ్రమైన చల్లటి నీటితో కడుగుతూ వుండాలి. దాని వలన కంటికి రక్తప్రసరణ పెరుగుతుంది. మంట తగ్గుతుంది. పుసులు నిల్వ కాకుండా వుంటాయి. క్రిములు క్లియర్ అవుతూ వుంటాయి. అలాగే వాడే సబ్బు, టవల్, కర్చీఫ్ సపరేట్‌గా వుంచాలి. పేషెంటు వాడుతున్నవి జాగ్రత్తగా పక్కన పెట్టాలి. మిగతా వారు వాడకూడదు. అలాగే నల్ల, చలువ అద్దాలు ధరించాలి. వాటిని కూడా ప్రతిరోజూ సబ్బు నీళ్ళతో శుభ్రపరుస్తూ వుండాలి. ఈ కళ్ళజోడును పొరపాటున కూడా ఇతరులు ధరించకూడదు. అలాగే బయటికి వెళ్లినపుడు వెలుతురు నుండి రక్షణ కొరకు ఈ కళ్ళజోడు వాడాలి.



Diprofloxin with Dexamethasone కలిగిన చుక్కల మందు రోజుకు 4 లేక 5 సార్లు వాడాలి. (ఉదా : Ciplox-D or Zoxan-D).

కంటి ఎరుపు, మంట తగ్గడానికి Astringent Eye drops కూడా రోజూ 4 లేక 5 సార్లు వాడాలి. (ఉదా : Clearine Eye Drops or Ikeel Eye drops or Zoomet Eye-drops) అలాగే Ciprofloxacin Eye ointment రోజుకు రెండుసార్లు వాడాలి. (ఉదా : Zoxan Eye ointment or Ciplox Eye ointment) రాత్రిపూట, పడుకునే ముందు తప్పనిసరిగా పైన తెలిపిన రెండు రకాల చుక్కల మందు వేసి, తరువాత ఐ ఆయింట్‌మెంట్ వేయాలి. కంటినొప్పి, వాపు తగ్గడానికి ఫ్లెక్సాన్ టాబ్లెట్ కాని, అల్ట్రాఫ్లామ్ టాబ్లెట్ కాని ఉదయం ఒకటి, సాయంకాలం ఒకటి చొప్పున 3 నుంచి 5 రోజులు వాడితే మంచిది. అలాగే కంటి దురద, వాపు ఎక్కువగా వుంటే కొంత అలర్జీ తగ్గేందుకు ఫెక్సోఫెన్ టాబ్లెట్ కాని, సెట్రిజన్ టాబ్లెట్ కాని ఉదయం అర టాబ్లెట్, సాయంకాలం అర టాబ్లెట్ వాడితే మంచిది. పైన తెలిపిన సలహాలన్నీ పాటిస్తే మొదటి రెండు రోజుల్లోనే బాగా ఇంప్రూవ్‌మెంట్ చాలా మందిలో వుంటుంది. చాలామంది బయట కామన్‌గా వాడే జెంటిసిన్ ఐ డ్రాప్ (వేపకాయమందు) అని వాడుతూ వుంటారు. వాటి వలన కొంతవరకు మాత్రమే ఉపయోగం వుంటుంది.

చాలామంది బయట కనపడగానే హాయ్ అంటూ షేక్‌హాండ్ ఇస్తూ వుంటారు లేక దగ్గరగా హత్తుకొని హల్లో చెబుతూ వుంటారు. వీరిలో ఎవరో ఒకరికి కండ్లకలక వుంటే మిగతా వారికి తొందరగా వ్యాప్తి చెందే అవకాశమున్నది. ఇతర దేశాలలో అయితే ఇంకా చెంప, చెంపా తగిలించి హల్లో చెబుతూ వుంటారు. ఈ పద్ధతులు అన్నీ కూడా వ్యాప్తి కండ్ల కలక ఒకరి నుండి ఒకరికి వచ్చే అవకాశమెక్కువ. అదే మన భారతీయ సంప్రదాయంలో అయితే దూరం నుండే రెండు చేతులు జోడించి నమస్కారంతో పలకరిస్తారు. ఎంతమంచి పద్ధతో మనది ఆలోచించండి. ఈ విధానం వలన కండ్ల కలక అంటుకొనే అవకాశం చాలా అరుదు. మన పద్ధతిలో ఎంత గొప్ప సత్యములు నిగూఢమై వున్నవో ఈ సంఘటన తెలుపుతున్నది.

కండ్లకలక వచ్చిన వారితో షికారుకెళ్ళడం, సినిమాకెళ్ళడం, హోటల్‌కి, పార్టీలకు, పిక్నిక్‌లకు

వెళ్ళడం మంచిది కాదు. అక్కడ ఎక్కువ జాగ్రత్తలు పాటించడానికి వీలుపడదు.

అలాగే సారాయి, పొగాకు, చుట్ట, బీడి, సిగరెట్ తాగడం మానెయ్యాలి. దానివలన తొందరగా జబ్బు నయమయ్యే అవకాశం మెరుగుపడుతుంది. అలాగే నాన్‌వెజ్ ఫుడ్ కూడా తీసుకోకుండా వుంటే మంచిది. ఎందుకంటే అందులోని మసాలా వలన కంటి ఇరిటేషన్ కొంత ఎక్కువయ్యే అవకాశం వుంది.

ఒక్కోసారి కండ్లకలక వున్న వారికి చెవుల ముందు భాగంలో గడ్డలు లాగా ఉబ్బి ఉంటాయి. దీనిని Auxiallary Lymphodenopate అంటాము. వీటి వలన కొంత నొప్పి వుంటుంది. సాధారణంగా వైరల్ రకం కండ్లకలకలో ఇవి వస్తూ వుంటాయి.

అలాగే లేడీస్ కాటుక పెట్టుకోవడం లాంటివి కండ్లకలక వున్నపుడు చెయ్యకూడదు. ఒకే పెన్సిల్, ఒకే కాటుక డబ్బా వాడితే ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందవచ్చు.

అలాగే చాలా మంది ముఖం తుడుచుకోవడానికి చిన్న టర్కీ టవల్ లాంటి నేప్‌కిన్ వాడుతూ వుంటారు. దానివలన ఎక్కువగా గుచ్చుకోవడం, కాటన్ పోగులు రాలడం జరుగుతూ



వుంటుంది. పలుచటి గ్లాస్కో క్లాత్ లాంటి వాటితో తుడుచుకొంటే చాలా సాఫ్ట్‌గా వుండి కళ్ళమీద శ్రమ తగ్గుతుంది.

అలాగే హాస్టల్‌లో వుండే విద్యార్థికి కండ్లకలక వస్తే రెండు మూడు రోజులు సెలవు ఇస్తే మంచిది. ఎందుకంటే మొదటి 2 లేక 3 రోజులలోనే వేరే వారికి వ్యాప్తి చెందుతుంది.

అలాగే కండ్లకలక వున్న వారితో ఒకే పరుపు మీద, దిండు మీద పడుకోరాదు. చిన్న పిల్లలను దూరంగా వుంచడం మంచిది.

స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చెయ్యడం లాంటివి చెయ్యకూడదు. ఎందుకంటే అందులో స్విమ్మింగ్ చేసే మిగతా వారికి కూడా ఈ కండ్ల కలక వచ్చే అవకాశమున్నది.

ఐదారు రోజులలో తగ్గకుండా వుంటే మంచి నేత్ర వైద్య నిపుణుని దగ్గర తప్పనిసరిగా ఒకసారి పరీక్ష చేయిస్తే మంచిది. ఒకోసారి రక్తం మరకలు కంటి కంజెక్టివా కింద వుంటాయి. దీనిని Hamrrhagec viral conjectivitis అంటాము. అలాగే ఒక్కోసారి నల్లపాప మీద సన్నటి తెల్లటి చుక్కల లాగా ఏర్పడి చూపు కూడా తగ్గిపోతుంది. దీనిని *punctate keratitis* అంటాము. ఇలా వున్నప్పుడు ట్రీట్‌మెంట్‌లో Atropine Eye Drops కూడా వాడవలసి వుంటుంది. అంతేకాకుండా చాలా నొప్పిగా వుండి లోపల Iritis కూడా వుండవచ్చు. దీనిని కూడా ఈ అట్రాఫిక్ చుక్కల మందు తగ్గిస్తుంది. అలాగే కంటి ప్రెజరు ఏ మాత్రం పెరిగిందని అనుమానమొచ్చినా Timolol Maleate చుక్కల మందును కూడా చికిత్సలో చేర్చాలి. అలాగే inflammation ఎక్కువగా వుంటే serativpeptidase tablets కూడా వాడితే మంచిది.

కండ్లకలక తగ్గడానికి కంటికి రెస్ట్ అనేది చాలా అవసరం. కండ్లకలకకు కారణమైన వైరస్‌ను ఏ రకమైనదీ కనుగొనాలంటే అత్యాధునిక వైరాలజీ సెంటర్‌కు పంపించి అక్కడ పరీక్ష చేయవలసి వుంటుంది. ఇది చాలా కష్టంతోను, ఖర్చుతోను కూడుకొన్న పద్ధతి. అందువలన చాలా మందికి ఈ పరీక్షచేయడం లేదు.

డాక్టర్ దగ్గర పరీక్ష చేయించిన తరువాత తప్పనిసరిగా ఆ పరికరాన్ని కండ్లలో వుంచే చోట స్పిరిట్‌తో తుడవడం మంచిది. ●

డాక్టర్ జి.ఎస్.కె.శేఖర్,
జనవిజ్ఞాన వేదిక, సబ్‌కమిటీ మెంబర్, హైదరాబాద్

◆ నాకు 30 సంవత్సరాలు. సంవత్సరం నుండి విపరీతమైన మంచినీళ్ళు తాగుతున్నాను. మా ఫ్రెండ్‌ని హాస్పిటల్‌కి తీసుకువెళ్ళినప్పుడు విపరీతమైన 'దావాద్రి' వేస్తే చూపించుకోండి అని వుంది. అసలు మనిషికి 'దావాద్రి' ఎక్కువ వేస్తే మంచిదా? తక్కువ తేస్తే మంచిదా? అసలు రోజుకి ఎన్ని లీటర్లు నీళ్ళు తాగాలి? కొంతమంది ఎక్కువ తాగితే మంచిది అంటున్నారు. కొంతమంది తక్కువ తాగితే మంచిదంటున్నారు. ఏది నిజం ? నాకు ఏ విషయం అంతుపట్టడం లేదు. కనుక దీని గురించి కుప్లంగా వివరించగలరు.

– అందె వెంకటేశ్వరరావు, మంగళగిరి.

దాహం ఎక్కువగా వేయడానికి చాలా కారణాలు వున్నాయి. కొన్ని పరీక్షలు చేసి కారణం తెలుసుకోవాలి. దానికి తగ్గట్టు చికిత్స చేయించుకోవాలి. అంతేగాని నీళ్ళు ఎక్కువ తాగితే మంచిదా, తక్కువ తాగితే మంచిదా అన్న ప్రశ్నకు తావే లేదు. ఎందుకంటే మన శరీరంలో మన అవసరాలకు తగ్గట్లు నీరు తీసుకొనే నియంత్రణ వ్యవస్థ ఒకటి వుంది. శరీరంలో నీరు తగ్గితే దాహం వేస్తుంది. మన శరీరం ఇలా నీటి లోపాన్ని పూరించుకొంటుంది. అలాగే నీరు మన శరీర అవసరాల కంటే ఎక్కువ తీసుకుంటే, అది మూత్రరూపంలో విసర్జించ బడుతుంది. అంతేకాని అందువల్ల వచ్చే ప్రయోజనమేమీ లేదు. విపరీతంగా దాహం వేస్తుంటే దానికి కారణాలు పరిశోధించి, తగిన చికిత్స తప్పకుండా చేసుకోవాలి.

◆ నా భార్య గర్భిణీగా వున్నప్పుడు షుగర్ వ్యాధి వచ్చింది. 4+ వరకు చూపించింది. డెలివరీ వరకు మందులు వాడాం. డెలివరీ తర్వాత నార్మల్‌కు వచ్చింది. మళ్ళీ భవిష్యత్‌లో ఆ వ్యాధి తల్లికి వచ్చే అవకాశముందా? పుట్టిన బిడ్డపై ఏమైనా ప్రభావం చూపుతుందా! (బేబీ ఆరోగ్యంగానే ఉంది. ఇప్పుడు పాప వయస్సు 8 నెలలు)

– డి.ఎ.వి.త్రినాథరావు, గవరపాలెం. అనకాపల్లి

దీనినే గెస్టేషనల్ డయాబెటిస్ అంటాము. దీనివల్ల బిడ్డ పెద్దదిగా వుండి కాన్పు సమయంలో సమస్య ఏర్పడడం, పుట్టిన వెంటనే బిడ్డకు చక్కెర లేమి (Hyproglycacmid) రావడం వంటి సమస్య తప్ప, బిడ్డపై ఎలాంటి ప్రభావం వుండదు. తల్లి మళ్ళీ గర్భిణీ అయితే మరల ఈ సమస్య రావచ్చు. అంతేగాని తల్లిపై కూడా ప్రత్యేకంగా దీని ప్రభావం వుండదు. **40-45** సంవత్సరాలు దాటాక, ఆ వయసు వారికి వచ్చే NIDDM అనే రకం షుగర్ వ్యాధి వచ్చే అవకాశాలు, ఇలాంటి వారిలో ఎక్కువగా వుంటాయి. ●

నిష్పక్షపాత విమర్శ



ఇతివృత్తం
(కథాసాహిత్య వ్యాసాలు)
రచన : గుడిపాటి,
వెల : రు. 45/-,
ప్రతులకు : ఋషి ప్రచురణలు,
విజయవాడ-3

తెలుగులో వచనా సాహిత్యంపై వచ్చిన విమర్శ తక్కువే. అందునా కథా సాహిత్యంపై వచ్చిన విమర్శ మరీ తక్కువ. అడపాదడపా కథా విమర్శ చేసే వాళ్ళే ఎక్కువ మంది కనిపిస్తారు తప్ప రెగ్యులర్‌గా కథా విమర్శ చేసే వాళ్ళు లేరు. ఆ కొరతను పూరించడానికి అన్నట్లు సమగ్ర అధ్యయనంతో - పూర్తి విశ్లేషణతో రెగ్యులర్‌గా కథా విమర్శ చేస్తున్న వారిలో గుడిపాటి ప్రముఖులు.

తెలుగు సాహిత్యంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న రకరకాల వాదాలు - సిద్ధాంతాలు సాహిత్యాన్ని ఎలా ప్రభావితం చేశాయో వివరించే వ్యాసాలన్నీ ఎక్కువగా ఆయా కాలాల నాటి కవిత్వ విశ్లేషణకే పరిమితమవుతున్నాయి. వచన సాహిత్యానికిచ్చే ప్రాముఖ్యత ఎప్పుడూ ద్వితీయమే. అందుకే గత ఇరవై ఏళ్ళలో వచ్చిన కథ, నవలా విమర్శ గ్రంథాలను వేళ్ళ మీదే లెక్కబెట్టుకోవాల్సి వస్తుంది. తెలుగు సాహిత్యంలో చోటు చేసుకునే కొత్త ధోరణులకు కవిత్వమే ప్రధాన వాహికగా నిలిచిన సంగతి నిజమే అయినా కథ, నవల కూడా ఆ ధోరణులను అంది పుచ్చుకుంటున్నాయనే సంగతి మరవరాదు. ఎప్పటికప్పుడు వస్తున్న కథా సాహిత్యాన్ని సిన్సియర్‌గా అధ్యయనం చేస్తున్న గుడిపాటి ఆ దిశగా చేసిన కృషి 'ఇతివృత్త'మనే కథా సాహిత్య విమర్శగా రూపుదాల్చింది. గత పాతికేళ్ళుగా తెలంగాణాలో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులను చిత్రీకరించిన ఉద్యమ సాహిత్య విశ్లేషణ "ఉద్యమ ప్రవాహం కథా తరంగం"లో కనిపిస్తుంది. ఆడవాళ్ళు తమ గురించి తాము ఆలోచించుకోడానికి స్ఫూర్తినిచ్చే సాహిత్యం తెలుగులో ఎప్పుడు వచ్చింది? ఎవరు రాశారు? స్త్రీవాదం రాకముందు స్త్రీలు రాసిన కథలు ఏ విధంగా ఉండేవి? స్త్రీవాదం వెలుగులో వస్తున్న కథలకీ, అంతకుముందు వచ్చిన కథలకీ మౌలికంగా ఉన్న తేడాలేమిటి? మన సమాజంపై వాటి ప్రభావం ఏమిటి? అన్న విషయాలను చర్చించిన వ్యాసమే "కథా సాహిత్యంలో స్త్రీవాద భావాధార' ఇదే ప్రాతిపదికపై దళిత కథను విశ్లేషిస్తూ, నిన్న-ఇవాళ దళిత కథ ఎలా రూపుదిద్దుకుంటుందో తెలియజేస్తూ "బహుముఖం దళిత కథా స్వరూపం"గా నిరూపించిన విధానం బాగుంది.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమ స్పృహ మొదలయిన తర్వాత 'తెలంగాణా కథ-భాష' గురించిన చర్చలు వేడందుకున్నాయి. ఈ రోజు ప్రత్యేకంగా అప్పటి తెలంగాణా రచయితలు తెలంగాణా భాషను వాడలేదని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. ఏ రచయిత అయినా తన రచనలు ఎక్కువ మంది పాఠకులు చదవాలనే కోరుకుంటారు. తప్ప ఒక ప్రాంతానికే పరిమితం కావాలని కోరుకోరు. అందుకే ప్రాంతీయ స్పృహ కలిగిన రచనల్లో కూడా సంభాషణలను మాండలికంలో, కథనాన్ని వ్యావహారికంలో రాయడం జరిగింది. ప్రాంతీయ స్పృహకు సంబంధించి భాష ఒక భాగం మాత్రమే. అదే సర్వస్వం కాదు, కారాదు. తెలంగాణా భాషకు సంబంధించి రెండవ తరంలో దేవరాజు మహారాజు, దాశరథి రంగాచార్యుల కంట్రిబ్యూషన్‌ను తప్పకుండా చెప్పుకోవాల్సిందే. వీరి తర్వాత ఉత్తమ ప్రభావం వల్ల మాండలిక రచనల ప్రాముఖ్యత పెరిగిందనే విషయాన్ని విస్మరించలేం. ఈ వ్యాసంలో కొన్ని వివాదాస్పద స్టేట్‌మెంట్‌లున్నాయి. ముఖ్యంగా "గీతాంజలి రాసిన కథల్లోనూ తెలంగాణా భాష తక్కువ" అన్నారు. అది నిజం కాదు. ఆమె మోతాదును మించిన మాండలికం వాడిందన్న మిషతో ఆమె కథలను, నవలను తిరస్కరించిన సంపాదకులున్నారు. మైనార్టీ జీవితాలకు సంబంధించి హైదరాబాద్ వాతావరణంలో కథలు రాసే ఏకైక రచయిత్రి ఆమె.

గుడిపాటి కథా సాహిత్యాన్ని అన్ని కోణాల నుండి విమర్శించేటప్పుడు వాటి పరిమితులను - లోపాలను కూడా నిజాయితీగా తెలియజేసిన తీరు ప్రశంసనీయం. రచయితలు కూడా అందుకు మినహాయింపు కాదు. విమర్శకుడి నిజాయితీకి - నిష్పక్షపాతానికి ఈ పుస్తకం చక్కటి ఉదాహరణ. కథలపై ఆసక్తి ఉన్న వారికే కాకుండా, కథకులను వారి లోటుపాట్లను సవరించుకోవడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుంది

- కె.పి.అశోక్‌కుమార్

శ్రీకారం



సక్సెస్
సత్తావున్న మనసుకే
రచన : పగడపాల కట్టా తిరుమల
వెల : రు. 25/-,
ప్రతులకు : పగడపాల కట్టా తిరుమల ఎమరాల్డ్ పబ్లికేషన్స్,
హెచ్.నెం. 8-2-601/జి/76, రోడ్ నెం.10,
బంజారాహిల్స్,
హైదరాబాద్



కీర్తిచక్ర పందిళ్ళపల్లి శ్రీనివాస్
రచన : రమణమూర్తి, వెల : రు.35/-,
ప్రతులకు : జనహర్ష పబ్లికేషన్స్ ప్రై.లి., విజయపురి, తార్నాక, సికింద్రాబాద్,
విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు,
ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు,
దిశబుక్ సెంటర్, హైదరాబాద్,
నవోదయ, నవయుగ, హైదరాబాద్

విజ్ఞానజ్యోతి ఆధ్యాత్మిక చైతన్య ప్రబోధిని
సేకరణ : రేకా కృష్ణార్జునరావు, వెల : రు.20/-,
ప్రతులకు : తక్షశిల ప్రచురణలు,
డోర్‌నెం.11-450/సి, 1, ఎస్.సి.సి.రోడ్,
మంగళగిరి, గుంటూరు జిల్లా



సమ్మోహపరిచే సదాశివకోన

ఎత్తయిన పర్వతాలు, అంబరాన్ని తాకే వృక్షాలపై నుండి పక్షుల కిలకిలా రావాలు, కొండల నడుమ నుండి వింత శబ్దాలు చేస్తూ దూకే జలపాతం, ముగ్ధమనోహర దృశ్యాల సమాహారమే సదాశివకోన జలపాతం. ఈ జలపాతంలో వెలసిన పార్వతీ సమేత సదాశివేశ్వరస్వామి భక్తకోటి కోర్కెలను తీరుస్తాడని భక్తుల నమ్మకం. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రానికి ఆగ్నేయంగా ఉన్న పుత్తూరుకు పది కిలోమీటర్ల దూరంలో శ్రీ సదాశివకోన ప్రకృతి రమణీయతను సంతరించుకుంది. సదాశివకోనలో వెలసిన సదాశివుని మహాలింగం, త్రేతాయుగంలో పరశురాముల వారు ప్రతిష్టచేసినట్లు పురాణాలు చెబుతున్నాయి. కోనలో గిరి శిఖరాల నుంచి జాలువారుతున్న జలపాతం, శ్రీవారి పాదాలను స్పృశిస్తూ ఉత్తర, ఈశాన్యాలుగా ప్రవహిస్తున్నది. శ్రీ సదాశివకోనకు తూర్పు ముఖంగా కిలోమీటర్ దూరంలో కొండల మీద నుంచి దుమికే జలపాతం ఒడ్డున శ్రీ కామాక్షీ దేవి, రాజరాజేశ్వరీ దేవాలయాలు అభిముఖంగా వెలసియున్నాయి. శ్రీ కామాక్షీ ఆలయానికి పక్కన ఎత్తయిన శిఖరం కింద ఉన్న సొరంగ మార్గం ప్రకృతి సిద్ధంగా ఏర్పడిందా అన్నట్లు ఉంది. 1932లో అప్పటి కంచి కామకోటి పీఠాధిపతి కాలి నడకన శివుని సన్నిధికి చేరుకుని వారం రోజుల పాటు యాగాలను, ప్రత్యేక పూజలు నిర్వహించి, శివుని దర్శించారు. ప్రస్తుత పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి కూడా 1998లో శ్రీ సదాశివేశ్వర కోనకు నడచి వెళ్ళి శివుని దర్శించారు. మహాశివరాత్రి, చిత్రాపౌర్ణమి, దేవీనవరాత్రులు, మాసపౌర్ణమి, జనవరి ఒకటవ తేదీ సందర్భంగా వేలాది మంది భక్తులు కాలి నడకన వచ్చి శివుని దర్శిస్తుంటారు. మన రాష్ట్రం నుంచే కాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు, పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. సదాశివకోన పాదాలు అనబడే నేగిలేటి వరకు రోడ్డు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి కొండల నడుమ కాలినడకన కోనకు చేరాల్సి ఉంది. రాళ్ళు రప్పలతో ఉన్న కాలిబాటను విస్తరిస్తూ వాహనాలు వెళ్ళేవిధంగా రోడ్డును వేయగలిగితే ప్రతిరోజూ వేలాది మంది భక్తులు సదాశివకోనలోని సదాశివేశ్వరుడ్ని దర్శించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.



రూ. 14 లక్షలతో కోనకు కొత్త అందాలు

ప్రస్తుతం రూ. 14 లక్షల రూపాయలతో ఆలయ గోపురంతోపాటు, మండపం నిర్మాణం జరుగుతోంది. నాగిలేటి నుంచి కొండపైకి, పాపానాయుడు పేట నుంచి కోన వరకు రోడ్డు వేయాలని ఆలయ కమిటీ తీర్మానించింది. రాష్ట్రాన్ని పర్యాటకరంగంలో ముందుకు తీసుకువెళతానని, టూరిజం తప్ప మరే ఇజం పనికిరాదని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించింది. సహజ సిద్ధంగా ప్రకృతి అందాలతో అలరారే సదాశివకోన వద్ద యాత్రికులకు బస, భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ఈ ప్రాంతమూ అభివృద్ధి చెందుతుంది. ●

✻ ఆర్.రమేష్

పదునెక్కుతున్న ప్రజలపాట

ప్రజానాట్యమండలి ప్రజల నుండే కవులను, గాయకులను, రచయితలను తయారుచేస్తుంది. వారి ద్వారా పాటను శక్తిమంతమైన ఆయుధంగా తీర్చిదిద్ది ప్రజాపోరాటాలకు, ఉద్యమాలకు సంఘీభావంగా నిలబెడుతుంది. మారుతున్న పరిణామాలకనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్తపాటను సృష్టిస్తుంది. ఆ క్రమంలోనే ఇటీవల హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రచయితల వర్క్‌షాప్ నిర్వహించింది. పాత, కొత్త రచయితలందరూ కలసి 25 మంది పాల్గొన్నారు. పాత కొత్తల మేలు కలయికలో వర్తమాన, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలపై అనేక కొత్త పాటలు సృష్టించారు. అందులో మచ్చుకు కొన్ని...

ఇటీవలి కాలంలో తమిళనాడు ఉద్యోగుల సమ్మె, సమ్మెను అణచివేసేందుకు జయలలిత ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ పోకడలు, వాటికి సుప్రీంకోర్టు సమర్థింపు, సమ్మె హక్కుపై విధించిన నిషేధం నేపథ్యంలో భాస్కర్ రచించిన ఈ పాట సమ్మె ఎంత విశిష్టమైందో చెబుతుంది.

"తల్లితో పోట్లాడి పాలు తాగే హక్కు బిడ్డకుంది.
భూమి పొట్టను చీల్చుకుని పుట్టె హక్కు మొక్కకుంది
చెమట పునాదులు గట్టి ప్రపంచాన్ని నిలబెట్టే
కార్మికులకు ఖచ్చితంగా సమ్మె చేసే హక్కు ఉంది."

తల్లీ బిడ్డల బంధంలా, ప్రకృతిలో భూమికి పంటకు ఉన్న సంబంధంలా కార్మికులకు సమ్మె హక్కు ఎంత సహజమైందో హృద్యంగా చిత్రిస్తుందీ పాట.

"కష్టజీవి చెయ్యి పడక - కార్ఖాన స్టాటు గాదు
మా రక్తమంత ఉడుకకుండ - రోడ్డు మీద తారు లేదు
వొడ్ల కుప్ప, గోంద్రు కప్ప - కోడిపెట్ట పాల పిట్ట
ప్రకృతిలో భాగమైన - ప్రాణమున్న ప్రతి జీవి
కష్టమొస్తె, నష్టమొస్తె, కన్నీరొలికే కాలమొస్తె
రకరకాల పద్ధతుల్లో రంకెలేసి దుంకుతాయి."

హక్కులు ఎంత సహజమైనవో ఆ హక్కులు ప్రమాదంలో పడ్డప్పుడు ప్రతిఘటనా అంతే సహజమని చెబుతుంది. చివరగా ఈ హక్కు మాకు ఎవరో ఇచ్చిన దయాభిక్ష కాదు, ఇది మేం పోరాడి సాధించుకున్న హక్కు. ఎవరికీ లేదు కాదనే హక్కు. ఇది మా జన్మహక్కు అని ఎలుగెత్తి చాటుతుంది.

మరో తాజా అంశం కూల్‌డ్రింక్స్. మోతాదుకు మించిన పురుగు మందుల అవశేషాలతో కూల్‌డ్రింక్స్ ప్రాణాంతకమైనవిగా తయారవుతున్నాయని సిఎస్.ఇ. బహిర్గత పరిచిన విషయం అందరికీ తెలుసు. ఇదే విషయాన్ని ప్రభుత్వ లాబ్స్ సైతం నిజమని రుజువుచేశాయి. అయినా మన ప్రభుత్వం మాత్రం వాటిలో ఎలాంటి లోపం లేదని ప్రకటించింది. బహుళజాతి కంపెనీల ప్రయోజనాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. ఈ అంశంపై సాంబరాజు యాదగిరి అత్యంత వ్యంగ్యంగా ఒక పాట రాశారు.

"ఆల్ ఇన్ ఒన్ కోలా
కోలాతో లీలలు చాలా
యాసిడ్, పురుగు మందుల పోటీలో డ్రింకులు గెలిచెను
ధూలా"

విషపూరితమైన ఉత్పత్తులు తయారు చేయడానికి ఈ డ్రింక్స్ కంపెనీలు ఒకదానికొకటి పోటీ పడుతున్న తీరును రచయిత మొహర్రం రోజుల్లో ఆడే "ధూలా" ఆటతో పోల్చాడు.

"స్కాములు బయట పడితే - పార్టీలో పదవులు పోతే
ప్రేమలోన ఫెయిలైతే - నీకు చావే దిక్కనుకుంటే
ఎండ్రిన్, ఎకలెక్స్ ఏది తాగినా రాదురా నీకు చావూ...
కూల్‌డ్రింక్‌తో ఊపిరి పోవూ...."

ఈ కూల్‌డ్రింక్స్ ఎంత ప్రమాదకరమైనవో చెపుతూనే మరోవైపు సమకాలీన అవినీతి రాజకీయాలను, టీనేజ్ దూడ ప్రేమలను, కల్తీ పురుగు మందులను ఎండగడుతుందీ పాట. ఇదే అంశంపై మరోపాటను స్ఫూర్తి రచించారు. ఇది కూడా వ్యంగ్య గీతమే అయినా మరో కొత్త కోణంలో సాగుతుంది.

"అయ్యా నే పోతున్నా....
నచ్చినట్టి చిన్నది, రమ్మంటూ ఉన్నది,
పెళ్ళాడుదమన్నది" అంటాడు కొడుకు.
అప్పుడు తండ్రి-
"వద్దురా ఓ కొడుకా
కులం కాని పిల్లను, వల్లను నెనొల్లను" అంటాడు.

కొడుకు ఈ పెళ్ళికి ఒప్పుకోకుంటే బావిలో పడి చస్తానంటాడు. తండ్రి బావుల్ల నీళ్లు లేవు. దూకినా చావు రాదు అంటాడు. కొడుకు పురుగు మందు తాగుతానంటాడు తండ్రి అన్నీ కల్తీ మందులు. తాగితే పురుగులే చస్తలేవు తాగుపో అంటాడు. కొడుకు రైలు పట్టాల మీద పడి చస్తానంటాడు. తండ్రి ఈ మధ్య రైళ్ళు పట్టాల మీద నడుస్తలేవు. పట్టాలు దిగి ఉరుకుతున్నయి అంటాడు. కొడుకు కరెంటు పట్టుకుంటనంటాడు. తండ్రి వచ్చీరాని కరెంటుతో చావుకు గ్యారంటీ లేదు అంటాడు.



కన్నీరు

కన్నీరు కార్చినంత మాత్రాన
నువ్వు ఓడిపోయినట్టు కాదు,
అదీగాక ఏడుపు
నీ ఏకైక ఆయుధం
అంతకన్నా కాదు.
వర్షించే మేఘానిది
దౌర్బల్యమూ కాదు
ద్రవించే హృదయానికి
ఉదాహరణది
ఓర్పుకు పరాకాష్టది
తన్ను తాను ఓదార్చుకునే
ధీరోదాత్త మనస్తత్వమది

- బి.ఇందిర

ఇలా పాట మొత్తం కరెంటు కోత, తాగునీటి కరువు, రైలు ప్రమాదాలు, కల్తీ పురుగు మందులు మొదలైన అంశాలను తెలుపుతూ చక్కటి చమత్కారాలతో సాగుతుంది. ఇక చివరగా

**"బతుకులోన చావులోన కలిసుంటామనుకున్నాము
బాస చేసుకున్నాము.
కాదంటే నువ్వు కాదంటే కోకాకోల తాగి చచ్చిపోతాము"**

అని ఆఖరి అస్త్రాన్ని సంధిస్తాడు కొడుకు. అంతే దెబ్బకి దిగి వస్తాడు తండ్రి.

**"వద్దురా ఓ కొడుకా....
మీ ఇష్టం పెండ్లి చేస్త, ప్రేమగా చూసుకుంట
కోకాకోల తాగితివంటే - తప్పకుంట చస్తవురా"** అని పెళ్ళికి ఒప్పుకుంటాడు. ఇలా ఈ పాట ఆద్యంతం హాస్యభరితంగా సాగుతుంది.

మాతృభాషలోని అమృతనాన్ని, మాతృభాషలోని కమ్మదనాన్ని తెలుపుతూ దశరథ, పుల్లారావు కలసి ఒక చక్కటి పాటను అందించారు.

**"విన్నాను అమ్మవొడిలో -కమ్మనైన తెలుగు
ప్రసరించెను నా మదిలో - విజ్ఞానపు వెలుగు"**

వైజ్ఞానిక వికాసానికి, మానవత్వ విలువలు పెంపొందడానికి మాతృభాష ఎంత గొప్పగా ఉపయోగపడుతుందో గుర్తు చేస్తుంది. మాతృభాషలో విద్యాబోధన జరిగితేనే పిల్లలకు సులువు. విద్యా వికాసానికి మాతృభాషలో విద్యాబోధనే ఉపయోగమని శాస్త్రీయంగా రుజువైంది. ఈ విషయం తెలిసి కూడా మన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ ఇంగ్లీషు చదువుల్ని, ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రోత్సహిస్తున్న తీరును కళ్ళకు కడుతుంది.

**"పచ్చనైన పైరు మీద పట్టినట్లు చీడపీడ
అచ్చ తెలుగు సొగసు మీద - ఆంగ్ల భాష పడగ నీడ
విష సంస్కృతి కోరల్లో - విలపించెను భాష
పట్టదేమి పాలకులకు - తెలుగు తల్లి ఘోష"**

తెలుగుభాష మీద, తెలుగుతనం మీద జరుగుతున్న దాడిని, ఇంగ్లీషుపై మోజును, పాలకుల నిర్లక్ష్యవైఖరిని తేలికైన పదాల్లో తేటపరుస్తుంది. ఇంకా తెలుగుభాషకు వన్నె తెచ్చిన మహనీయులందరినీ స్మరిస్తుంది. పాలకులు పరాయి ప్రభువులకు సాగిలబడుతున్న వైనాన్ని విమర్శిస్తుంది. ముగింపులో-

**"త్యాగాలతో సాధించిన - విశాలాంధ్ర దేశం
విద్రోహుల చేతుల్లో - పడనీయకు నేస్తం"** అంటూ చక్కటి సందేశాన్నిస్తుంది.

ఇక అవినీతి విషయానికొస్తే అందరికంటే మనమే ముందున్నాం. 32 వేల కోట్ల స్టాంపుల కుంభకోణానికి మన రాష్ట్రమే కేంద్రం. రాష్ట్రంలో ఏ మూల ఏం జరిగినా, చీమ చిటుక్కుమన్నా నాకు తెలిసిపోతుంది. మీ అందరి జాతకాలు నా దగ్గర ఉన్నాయి అని ఢంకా బజాయించే మన హైటెక్ ముఖ్యమంత్రికి సిట్ పోలీసులు రంగ ప్రవేశం చేసే వరకూ ఈ విషయం తెలియదంటే మనం నమ్మలా? అదే విషయాన్ని తన పాటలో ప్రస్తావించాడు వి.రాజగోపాల శర్మ (పెన్నార్)

**"బాబు జమాన అవినీతి ఖజాన
కోట్ల దబ్బు మింగేసే తానతందాన
బ్యాంకు అప్పు మిగిలిపోయే తందానతాన"**

బాబుగారి కనుసన్నలలో అవినీతిలో మన రాష్ట్రం ఎంత ప్రగతి సాధించిందో వివరిస్తుంది.

**'కుంభకోణాల లెక్క విప్పితే... తెలుగుదేశంలో
మొట్టమొదటి స్థానం మనదేలే... హోల్ భారతంలో
అవినీతి గుట్టునంత రట్టు చేస్తే... ఆంధ్ర దేశంలో
అగ్రస్థానం ఖాయమంట - మన భారతదేశంలో
వేల కోట్లు అప్పులాయె - తానా తందాన
పస్తులేమొ తప్పవాయె - తందాన తాన'**

ఏ రంగంలో ఎంత అవినీతి జరిగిందో లెక్కలతో సహా చెపుతుంది.

**"స్టాంపుల స్కాం చిత్రం చూడరో... ఎన్నివేల కోట్లు...
5 వేల కోట్లు...
అర్బన్ బ్యాంకుల అవినీతి వినరో... 2 వేల కోట్లు
ప్రభుత్వ రంగాన్ని తెగనమ్మగా... 400 కోట్లు
మద్యం అమ్మకాల ఆట చూడరో... 700 కోట్లు"**

వచనం : ఆగెహె... ఇంతకీ పులిరాజాకి ఎయిడ్స్ వస్తుందా?

**కృష్ణయాదవ్‌కు శిక్ష పడుతుందా...
ఇంతకీ బిగ్‌బాస్ ఎవర్రేయ్...
"తెలుగు ప్రజల సొమ్మంత - తాన తందాన
స్విస్ బ్యాంకులోన చేరి - తందాన తాన"**

రాష్ట్రంలో గత 8 సంవత్సరాలుగా జరిగిన అన్ని కుంభకోణాల్ని సవివరంగా చర్చిస్తుందీ పాట.

(మిగతా వచ్చే వారం)

మనపాట

మళ్ళీ వినిపిస్తోంది మన పాట
తల్లీ! కనిపిస్తోంది మన బాట ॥మళ్ళీ॥
అలుపెరగని పాదాలే అనుభవాల గనులై
ఉద్యమ కథనాలను ఉపదేశిస్తున్న వేళ...
శిరసెత్తిన వేదనలే భాస్వర స్వరఝురులై
కదన వేదికలపైన కదులుతున్న వేళ... ॥మళ్ళీ॥
త్రివేణి సంగమ గర్భములోన
త్రిశూలాలు వెర్రిగా మొలుచుకువచ్చిన వేళ..
సబర్మతీ ఆశ్రమ ప్రాంగణములోన
కన్నీళ్ళూ, నెత్తురు కళ్ళాపి జల్లువేళ... ॥మళ్ళీ॥
దారుణ రుణ పాచిక
విదేశీ శకుని విసురుతుంటే
విష సంస్కృతి వీచిక
విలువలు కూల్చేస్తుంటే.. ॥మళ్ళీ॥
మతం తెలిసి మనిషిని పలుకరిస్తున్న వాళ్ళు
నొసట చూసి మంచినీళ్ళు చిలుకరిస్తున్న వాళ్ళు
చేయి చేయి కలిపి మన చరితను ప్రశ్నిస్తుంటే
జవాబుగ మన గొంతును వినిపిస్తున్నది పాట
జెండాగా మన చేతిన కనిపిస్తున్నది పాట ॥మళ్ళీ॥



- నల్లి ధర్మారావు

న్యాయసలహాలు

ఈ మోసాలకు అంతం లేదా?

◆ నేను ఒక రిసార్ట్స్‌లో పదివేల రూపాయలు పెట్టుబడిగా పెట్టాను. దానికి గ్యారంటీ లేకుండా పోయింది. నేను పెట్టుబడి పెట్టిన సొమ్ము రాబట్టుకోవడానికి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినా ఫలితం కనిపించలేదు. నా సొమ్మును రాబట్టుకోవడానికి చట్టపరంగా ఏదైనా అవకాశం ఉందా?

కె. శివశంకరరావు, బ్రాడీపేట, గుంటూరు

☛ రిసార్ట్స్, ఇతర ప్రయివేటు ఆర్థిక సంస్థల్లో పెట్టుబడి పెట్టేటప్పుడు ఆయా సంస్థలకు చట్టపరమైన అనుమతులు ఉన్నాయా, లేదా రిజర్వుబ్యాంక్ అనుమతి ఉందా, లేదా అని విచారించుకోవాలి. ఆకర్షణీయమైన వడ్డీలకు ఆశపడి పెట్టుబడి పెట్టడం సరైంది కాదు. ఒక సంస్థకు డిపాజిట్లు సేకరించే అధికారం ఉందా, లేదా అని ఆర్‌బిఐ ద్వారా తెలుసుకోవచ్చు. ఏ రకమైనా ఆర్థిక లావాదేవీలకైనా పెట్టుబడి పెట్టాలంటే ఆ సంస్థకు ఆర్‌బిఐ అనుమతి అవసరం. ఈ రకమైన ఆర్థిక అరాచకాలు అరికట్టడం కోసం మన రాష్ట్రంలో 1999లో ఒక చట్టం (ఆంధ్రప్రదేశ్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ 1999) చేశారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా డిపాజిటర్లు తాము మోసపోయామని, అన్యాయం జరిగిందని భావిస్తే వారు ఆయా జిల్లాల్లోని కలెక్టర్‌కు, జిల్లా పోలీస్ సూపరిండెంట్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదుతో బాటుగా పెట్టుబడి స్వీకరించిన సంస్థ ఇచ్చిన రశీదు డూప్లికేట్ కాపీలను జతచేయాలి.

ఈ ఫిర్యాదు అందిన తర్వాత ఆయా అధికారులు దీనిపై విచారించి సంబంధిత సంస్థ ఆస్తులను, బ్యాంక్ డిపాజిట్‌లను జప్తు చేయాల్సిందిగా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తారు. ఇందుకు అవసరమైన నోటిఫికేషన్ జారీ చేయవలసిందిగా కోరతారు. దీని ఆధారంగా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేస్తుంది. నోటిఫికేషన్ జారీతో బాటు మొత్తం వ్యవహారాన్ని స్పెషల్‌కోర్టుకు రిఫర్ చేస్తుంది. ఆ స్పెషల్‌కోర్టు ఆ సంస్థ ఆర్థిక లావాదేవీలు, డిపాజిటర్ల క్లెయిమ్స్ పూర్తిగా విచారించి ఎటాచ్‌మెంట్ ఆర్డర్‌కు తుది రూపునిస్తుంది. తర్వాత ఆయా ఆస్తులను అమ్మి ఆ సంస్థలో పెట్టుబడి పెట్టినవారికి చెల్లించాల్సిన సొమ్మును చెల్లిస్తారు. ఆ చట్టం స్పష్టంగా ఉన్నా అధికారులు సకాలంలో స్పందించడంలేదు. దీనిని అమలుచేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. జిల్లాలోని జిల్లాకోర్టులు, అదేవిధంగా హైదరాబాద్, విశాఖ, విజయవాడ నగరాల్లోని మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులను స్పెషల్‌కోర్టులుగా ప్రభుత్వం నోటిఫై చేసింది. అదేవిధంగా ఫిర్యాదులను అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు, హైదరాబాద్, విశాఖ, విజయవాడ నగరాల్లో పోలీస్ కమిషనర్లకు అందించాలి.

మీరు ఎదుర్కొనే న్యాయపరమైన సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయవాదులు సలహాలు ఇస్తారు. ఈ సమస్యలతో సతమతమయ్యే పాఠకులు తమ ప్రశ్నలను ప్రజాశక్తికి పంపిస్తే వెలువెంబడి న్యాయవాదుల సమాధానాలు ప్రచురిస్తాము.

చిరునామా :

న్యాయసలహాలు,
ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి దినపత్రిక, స్ట్రీట్ నెం. 1,
అశోక్‌నగర్, హైదరాబాద్ - 20

బిల్డర్ మోసం చేశాడు

◆ నేను హైదరాబాద్‌లో ఒక బిల్డర్ ద్వారా అపార్ట్‌మెంట్ తీసుకున్నాను. బ్రోచర్‌లో చూపిన విధంగా పార్కింగ్ ప్లేస్ కేటాయించలేదు. అదేవిధంగా హుడా నిబంధనలు కూడా పాటించకుండా నిర్మాణం చేశారు. దీని వల్ల నాకు నష్టం జరిగింది. దీనిపై నష్టపరిహారం పొందవచ్చా? అపార్ట్‌మెంట్‌ల కొనుగోలుకు చట్టపరమైన రక్షణలున్నాయా?

కె. మనోహర్, అమీర్‌పేట, హైదరాబాద్

☛ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనేముందు సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి తగిన అనుమతి ఉన్నదా, లేదా, ఉంటే దాని ప్రకారం నిర్మాణం జరుగుతోందా అనే విషయాన్ని ముందుగా పరిశీలించుకోవాలి. బిల్డర్ బ్రోచర్‌లో ప్రకటించిన అన్ని అంశాలు తు. చ తప్పకుండా అమలు జరపడమే గాకుండా చట్టపరమైన అన్ని నిబంధనలను అనుసరించాలి. వీటిలో ఏరకమైన ఉల్లంఘన ఉన్నా లేదా కల్పించాల్సిన సౌకర్యాలు కల్పించకున్నా ఆ బిల్డర్‌కు వ్యతిరేకంగా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చు. అపుడు ఫోరం విచారణ జరిపి కొనుగోలుదారుకి నష్టం వాటిల్లిందనే నిర్ధారణకు వస్తే తగు పరిహారం చెల్లించాలని బిల్డర్‌ను ఆదేశిస్తుంది. నిర్మాణపరమైన లోపాలు, చట్టపరమైన నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి ఆ నిర్మాణాన్ని నిబంధనలకు అనుగుణంగా మార్చుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం అపార్ట్‌మెంట్‌ల నిర్మాణంలో పార్కింగ్ ఏరియా తప్పకుండా వదలాలి. పార్కింగ్‌కు నిర్దేశించిన పరిధిలో ఎటువంటి నిర్మాణాలు చేయడానికి వీల్లేదు. ఒకవేళ అటువంటివి జరిగితే స్థానికసంస్థల అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు కూల్చివేస్తారు. అది జరగని పక్షంలో కోర్టును ఆశ్రయించవచ్చు.

ఎ. సత్యప్రసాద్,
హైకోర్టు న్యాయవాది

రుచి

ఉల్లిపాయ పచ్చడి

కావలసిన వస్తువులు:

పెద్ద సైజు ఉల్లిపాయలు: రెండు
ఎండుమిర్చి: ఆరు లేక ఏడు
ధనియాలు: రెండు టీ స్పూన్‌లు
శనగపప్పు: రెండు టీ స్పూన్‌లు
మినపప్పు: రెండు టీ స్పూన్‌లు
అల్లం ముక్క: చిన్నది
చింతపండు: తగినంత
కొత్తిమీర: ఒక కట్ట

చేసే విధానం: ఉల్లి పాయలను సన్నని ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ముందుగా ఓ స్పూను నూనె వేసి ఎండు మిరపకాయలు వేయించాలి. అవి తీసి ధనియాలు, మిగతా పప్పులు విడివిడిగా వేయించుకోవాలి. ఉల్లిపాయ మినహా మిగిలినవన్నీ తగినంత ఉప్పువేసి దంచాలి. అవి మెత్తగా అవడానికి మధ్యమధ్య కొంచె నీళ్ళు పోయవచ్చు. ఇవన్నీ మెత్తగా అయిన తరువాత అందులో ఉల్లిపాయ ముక్కలు వేసి మెత్తగా నూరాలి. ఇందులో కావాలనుకుంటే రెండు వేయించిన టమాటాల పేస్టును కూడా కలుపుకోవచ్చు. చివరగా సన్నగా తరిగిన కొత్తిమీర కలపండి. ఇది దోసె, ఇడ్లీలలో చట్నీగా కూడా బాగుంటుంది.

బేసన్ లడ్డూ

లడ్డూ పేరు చెప్పగానే మనకు నోరూరుతుంది. ఇంట్లోనే తేలికగా చేసుకోగలిగే బేసన్ లడ్డూ గురించి తెలుసుకుందాం.

కావలసిన వస్తువులు:

శనగపిండి – పావు కిలో
పంచదార – పావు కిలో
నెయ్యి – 150 గ్రాములు
యాలకులు – ఐదారు

చేసే విధానం: ముందుగా శనగపిండిని జల్లించి పెట్టుకోవాలి. పంచదారను పొడి చేసుకొని పక్కన ఉంచాలి. జల్లించిన శనగ పిండిని బాండీలో పోసి సగం నెయ్యి వేసి కమ్మని వాసన వచ్చే వరకూ వేయించాలి. ఇప్పుడు మిగతా నెయ్యిని కూడా పోయి కలపాలి. బాండీ దించేసి పంచదార పొడిని కలపాలి. యాలకులను పొడి చేసి ఇందులో కలిపి లడ్డూలు కట్టుకోవాలి. నెయ్యి ఎక్కువగా ఇష్టపడేవారు మరికాస్త కావాలనుకుంటే కలుపుకో వచ్చు. ఈ లడ్డూలను పిల్లలు చాలా ఇష్టంగా తింటారు.

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- పాఠశాల విద్యార్థులకు 'ప్రిపరేషన్' పాఠాలు
- విద్యార్థులకు కొత్త కోర్సుల అడ్మిషన్‌లు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి. న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'కౌన్సిలింగ్'
- 'వ్యక్తిత్వవికాసం'/మ్యాథ్స్ స్కిల్స్...... ఇలా అందరికీ అవసరమైన సమాచారమందించే ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక
- అమూల్యమైన ఈసమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు :

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 150లు, పోస్టుద్వారా రూ. 160 లు
అర్ధసంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 80లు, పోస్టుద్వారా రూ. 85 లు

మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ/డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్‌నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20, ఫోన్ : 7665420, 7663761, మేనేజర్ : 7673787, ఫ్యాక్స్ : 763921, **website : www.prajasakti.com, e-mail : prajasakti@hotmail.com**

చందాదారులుగా చేరండి సమాచారం మీముంగిట నిలుస్తుంది